





epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 166 | 10-09-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్ న్యూస్..

### ఏపీ, తెలంగాణలో మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు..కేంద్ర కేబినెట్ ఆమోదం

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాలో పలు రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని 17 జిల్లా?ల్లో 5 మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులతో 540 కిలో మీటర్ల మేర నాలుగు రాష్ట్రాల్లో అదనపు రైల్వే మార్గాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టులకు అంచనా వ్యయం రూ.10వేల 021 కోట్లు. 2029--30 నాటికి ఈప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బుధవారం(సెప్టెంబర్9) జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. తమిళనాడులోని అరక్కోనం నుంచి రేణిగుంట వరకు మూడు, నాలుగు లైన్ల రైల్వే నిర్మాణ పనులు చేపట్టనున్నారు. హోసూరునుంచి ఓమాలూరు వరకు డబ్లింగ్ పనులు, వైట్ ఫీల్డ్ నుంచి బంగారాపేట్ వరకు 3, 4 లైన్ల రైల్వే ట్రాక్ పనులు, సాలెం-కారూర్-దుండిగల్ వరకు రైల్వే డబ్లింగ్ పనులు చేపట్టనన్నారు. పనులు ఈ ప్రాజెక్టుల్లో భాగంగా సికింద్రాబాద్(ఘట్ కేసర్) నుంచి కాజీపేట వరకు 110 కిలోమీటర్లు మల్టీ ట్రాకింగ్ నిర్మించనున్నారు.



### కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్

## ఎప్పుడూ కోరుకోలేదు: మహేశ్ గౌడ్

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ కోరుకోలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు(బుధవారం) అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. కేసీఆర్‌కు చెడు జరగాలని ఎమ్మెల్యే హరీశ్ రావు పూజలు చేశారని స్వయంగా కవిత చెప్పారని అన్నారు. తాము ఏరోజూ కేసీఆర్ చెడు కోరుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎవరి చెడునూ కోరుకోదని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం పట్ల వేరే ఆలోచన లేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ బాత్‌రూమ్‌లో జారీ పడితే గ్రీన్ ఛానల్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వైద్యం చేయించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు.

2

### అసెంబ్లీ సమావేశాలు జరగకుండా కేసీఆర్

# కుట్ర పన్నారు

## సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,**

బీఆర్ఎస్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫామ్‌హౌస్‌లో కుట్రకు ప్రణాళికలు రూపొందించారని ఆరోపించారు. ఈరోజు (బుధవారం) అసెంబ్లీలో ముఖ్యమంత్రి పలు అంశాలపై మాట్లాడారు. కుట్రపూరితంగా సభను అడ్డుకోవాలని బీఆర్ఎస్ సభ్యులు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై చర్చ కోసమే తాము అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 22ఏ భూములు సహా అన్ని అంశాలను చర్చించాలనుకున్నామని పేర్కొన్నారు. ఈ అంశాలపై చర్చ జరిగితే వారికి రాజకీయ సమాధి తప్పదని కుట్ర చేశారని ఆగ్రహించారు.

**కేసీఆర్ కుట్ర పన్నారు..**

అసెంబ్లీ సమావేశాలకు ముందురోజు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పిలుచుకుని కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. అసెంబ్లీ సమావేశాలు జరగకుండా కేసీఆర్ కుట్ర పన్నారని ఆరోపించారు. 'ఉత్తరాఖండ్‌లో మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభ ప్రాంతాన్ని.. బీజేపీ అనుబంధ సంస్థ =ూా శుద్ధి చేసింది. ఆ ఘటనను ఖండిస్తూ రాష్ట్రపతికి ఫిర్యాదు చేశాం. దురదృష్టవశాత్తు అలాంటి ఘటనే మన తెలంగాణలో జరిగింది. పార్లమెంట్, ముంబై, పుల్వామా దాడిలో పాల్గొన్న తీవ్రవాదులకు.. ఉన్మాదులుగా తయారైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తేడా లేదు. కొంతమంది ముష్కరులు వచ్చి మన అసెంబ్లీ ఎదుట.. ఉద్యోగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగులపై దాడి చేశారు. స్పీకర్‌తోపాటు వారి తల్లిని అవమానించారు. నేతల వ్యాఖ్యలను సమాజమంతా ఖండించింది. ఏ ఫామ్‌హౌస్‌లో కుట్రలు చేశారు అక్కడే నిరసన తెలపాలని నిర్ణయించుకున్నారు. ఫామ్‌హౌస్‌లో పన్నిన కుట్రలకు వ్యతిరేకంగానే.. అక్కడ నిరసన తెలపడానికి వెళ్లారు.. దాడుల కోసం కాదు. ప్రజాస్వామిక పద్ధతిలో డప్పు కొట్టి దండోరా వేయడం ద్వారా.. తమ మనసులోని భావాలను వ్యక్తీకరించారు' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటే ప్రజలకు ఓ నమ్మకం.. 'కాంగ్రెస్ అంటే ప్రజలకు ఓ నమ్మకం, విశ్వాసం. గొప్ప లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. దేశం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసింది. అణచివేత, వివక్షకు లోనైన జాతుల అభివృద్ధి కోసం.. రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సంక్షోభాలు ఎదుర్కొన్నప్పుడు.. మన దేశాన్ని నిలబెట్టింది కాంగ్రెస్ మాత్రమే. బ్రిటిష్ వారి దోపిడీ, దుర్మార్గాలపై పోరాడింది కాంగ్రెస్సే. మన రాజ్యాంగం భారత్‌ను ప్రపంచ దేశాల ఎదుట.. గర్వంగా నిలబడేలా చేసింది' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### సబితపై పోలీసుల దాడి

## వీడియోలను గవర్నర్‌కు చూపించాం: కేటీఆర్



2

తెలంగాణలో పరిస్థితులను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు వివరించినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈరోజు(బుధవారం) గవర్నర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు, కేసీఆర్ ఇంటి వద్ద కాంగ్రెస్ చావు డబ్బు, తదితర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.



2

## 'ఒకరి చావు కోరడం సమర్థనీయం కాదు'.. కేసీఆర్‌పై వ్యాఖ్యలకు ఎమ్మెల్యే వివరణ

### సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ అనుచిత

## వ్యాఖ్యలు.. సీపీ సజ్జనార్‌కి ఎంపీ మల్లు రవి ఫిర్యాదు

2

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 356, 352 కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌కి ఎంపీ ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌పై.. కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.కేటీఆర్ వ్యాఖ్యలు పరువు నష్టం, అనుచితంగా ఉన్నాయని ఎంపీ ఆరోపించారు. కేటీఆర్‌పై పలు సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేయాలని సీపీ సజ్జనార్‌కి విజ్ఞప్తి చేశారు.



### సీఎంపై మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు..

## అసెంబ్లీ స్పీకర్ అభ్యంతరం



సీఎం రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధ్వజమెత్తారు. ఏలేటి చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎంను అవమానపరిచి, ఏకవచనం ప్రయోగిస్తుంటే ఏం చేయాలి? అని ప్రశ్నించారు. మహేశ్వర్ రెడ్డి కూడా ఏకవచనం ప్రయోగిస్తున్నారని అన్నారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కోరారు.

2

## తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరు: బండి సంజయ్

**భద్రాద్రి కొత్తగూడెం,**

తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈరోజు(బుధవారం) భద్రాచలంలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి.. బీజేపీ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల తరువాత బీజేపీ అధిష్ఠానం టార్గెట్ తెలంగాణ అని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి బీజేపీ కార్యకర్త పై అక్రమ కేసులు పెట్టి వేధించారని మండిపడ్డారు.

# వారిపై ఉగ్ర కేసు ఎత్తివేయలేదు.. దర్యాప్తు కొనసాగుతోంది: ఎన్ఐఏ

**న్యూఢిల్లీ:**

అమెరికా దేశస్థుడు మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ సహా ఏడుగురు విదేశీయులపై ఉగ్రవాద ఆరోపణలను పూర్తిగా ఉపసంహరించుకోలేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఇప్పటివరకు నిందితులపై దేశంలోకి అక్రమంగా ప్రవేశం, నివాసం, సంచరించడం వంటి నేరాలు రుజువు అయ్యాయన్నారు. దీనికి సంబంధించి ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారెనర్స్ యాక్ట్ (ఐఎఫ్ఏ) కింద ఎన్ఐఏ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిందని వెల్లడించారు. భారత్‌లోని సాయుధ గ్రూపులతో సంబంధాలు, ఉగ్ర కుట్ర ఆరోపణలతో వాన్‌డైక్‌తో పాటు మరో ఆరుగురు విదేశీయులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఈ కేసులో మంగళవారం నాడు ఏడుగురిపై ఐఎఫ్ఏ చట్టంలోని సెక్షన్లు 21, 23 కింద ఆ సంస్థ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఇందులో ఉపా (ఉపా) నిబంధనలను ప్రస్తావించకపోవడంతో ఉగ్రవాద ఆరోపణలను ఎన్ఐఏ ఎత్తివేసిందన్న ప్రచారం మొదలైంది. ఈ ప్రచారంపై ఎన్ఐఏ వర్గాలు స్పందిస్తూ నిందితులపై ఉగ్రవాద దర్యాప్తును నిలిపివేయలేదని స్పష్టం చేశాయి. వారందరిపై యూఏపీఏ కింద దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నాయి. దర్యాప్తులో ఇప్పటివరకు స్పష్టంగా నిర్ధారణ అయిన నేరాలకు సంబంధించి మాత్రమే ప్రస్తుత ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు తెలిపాయి. ఉపా కింద నేరం రుజువయ్యే ఆధారాలు దర్యాప్తులో వెలుగులోకి వస్తే తదుపరి దశలో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉందని ఎన్ఐఏ వర్గాలు చెబుతున్నాయి. అంటే.. ప్రస్తుత ఛార్జ్‌షీట్‌లో ఉపా సెక్షన్లు లేకపోవడం కేసులోని ఉగ్రవాద కోణం పూర్తిగా ముగిసిందని అర్థం కాదని పేర్కొన్నాయి. సరైన ఆధారాలు లభిస్తే భవిష్యత్తులో ఉపా నిబంధనలనూ చేర్చే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నాయి.

# మోదీ-పుతిన్ భేటీలో కీలక చర్చలు..

## ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్‌పై భారత్ ఫోకస్..

## ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ

## అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం

**ఇంటర్నెట్ డెస్క్:అక్షరకలం ప్రతినిధి**


IANS

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ జరగనుంది. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశంలో రక్షణ, వాణిజ్యం, ఇంధనం, అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రక్షణ రంగంలో ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్ కొనుగోళ్లపై భారత్ కీలక చర్చలు జరపనున్నట్టు సమాచారం భారత్-రష్యా రక్షణ సహకారంలో ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ కీలకమైనది. భారత్ గతంలో రష్యాతో ఐదు ఎస్-400 వ్యవస్థల కోసం ఒప్పందం చేసుకుంది. వాటిల్లో మూడింటిని ఇప్పటికే రష్యా నుంచి డెలివరీ తీసుకుంది. మిగిలిన రెండింటినీ ఈ ఏడాది చివర్లో అందుకోవాల్సి ఉంది. వాటి గురించి, భవిష్యత్ రక్షణ అవసరాల గురించి కూడా మోదీ-పుతిన్ చర్చించే అవకాశం ఉంది. మోదీ-పుతిన్ భేటీలో అత్యంత ఆసక్తికరమైన అంశం రష్యా ఎస్‌యు-57 ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్. భారత్‌కు ఎస్‌యు-57 విమానాలను విక్రయించే అంశం చర్చల అజెండాలో ఉందని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అయితే భారత్ కేవలం విమానాలను కొనుగోలు చేయడంపైనే కాకుండా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌పై కూడా ఆసక్తి చూపుతోంది. ఎస్‌యు-57 తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్‌లోకి తీసుకురావడం ద్వారా దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నది ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇక, భారత్-రష్యా సంయుక్త రక్షణ సహకారానికి ప్రతీకగా నిలిచిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిసైల్‌ను కూడా మరింత అభివృద్ధి చేయాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. బ్రహ్మోస్‌కు అదనపు సామర్థ్యాలు, కొత్త ఫీచర్లు జోడించి దాని పనితీరును పెంచడం గురించి చర్చలు జరుగుతున్నాయని పెస్కోవ్ తెలిపారు. ఇది కేవలం భారత సైనిక సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్తులో రక్షణ ఎగుమతులకు కూడా ఉపయోగపడే అవకాశం ఉంది. మోదీ-పుతిన్ చర్చలు రక్షణ రంగానికే పరిమితం కావు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, అణుశక్తి సహకారం, అరుదైన ఖనిజాల అన్వేషణ వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. భారత్-రష్యా సంబంధాలను సాంప్రదాయ ఆయుధ కొనుగోళ్లకు మించి సంయుక్త తయారీ, టెక్నాలజీ భాగస్వామ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో మరింత విస్తరించాలనే ప్రయత్నం కనిపిస్తోంది. సెప్టెంబర్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. దీనికి ఒక రోజు ముందు మోదీ-పుతిన్ ద్వైపాక్షిక భేటీ జరగనుంది.

# 'మా ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి.. అంత ధైర్యం ఎలా వచ్చింది?'

**ఇంటర్నెట్ డెస్క్:**

జులైలో జరిగిన కాక్‌టోవ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనల్లో పాల్గొన్నందుకు ఓ విద్యార్థికి గ్రేటర్ నొయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసు జారీచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తాము స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. వాటిని ఉల్లంఘించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. 'ఓ విద్యార్థికి మేజిస్ట్రేట్ నోటీసు ఎలా ఇస్తారు? విద్యార్థులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని మా ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. అయినప్పటికీ ఓ మేజిస్ట్రేట్‌కు అలా చేయడానికి ఎంత ధైర్యం?' అని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మండిపడింది. సుప్రీంకోర్టు తన అసాధారణ అధికారాలను ఉపయోగిస్తూ జులైలో జరిగిన సీజేపీ ఆందోళనలకు సంబంధించి విద్యార్థులపై నమోదైన అన్ని కేసులనూ కొట్టివేయాలని ఈ నెల 1న ఆదేశాలు జారీ చేసింది. జులై 20 నుంచి 25 మధ్య దేశ వ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఇకపై కొనసాగించరాదని, వాటిని అన్నిరకాలుగా క్లోజ్ చేస్తున్నట్లుగా పరిగణించాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఆ ఆందోళనలకు సంబంధించి భవిష్యత్తులో ఏ విద్యార్థిపైనా కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని పేర్కొంది. ఈ నేపథ్యంలో గ్రేటర్ నొయిడాకు చెందిన ఓ విద్యార్థి విషయంలో మేజిస్ట్రేట్ నోటీసు జారీచేసిన విషయాన్ని బిశ్వజిత్ భట్టాచార్య అనే సీనియర్ న్యాయవాది సుప్రీం న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనను దేశంలోని విద్యార్థులపై జరుగుతున్న ఓ ప్రయోగంగా అభివర్ణించారు భట్టాచార్య. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ధర్మాసనం జోక్యం చేసుకోవాలని కోరారు. దీనిపై సీజేఐ స్పందిస్తూ.. గౌతమ్‌బుద్ధ నగర్ జిల్లా మేజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ల నుంచి వివరణ కోరనున్నట్లు తెలిపారు. కాగా.. గౌతమ్‌బుద్ధ యూనివర్సిటీలో చదువుతున్న ఓ విద్యార్థికి ఈ నెల 4న ఈ నోటీసు జారీ అయింది. ప్రభుత్వ వ్యతిరేక సమాచారాన్ని ప్రచారం చేయడం సహా జంతర్‌మంతర్ వద్ద జరిగిన సీజేపీ ఆందోళనలో పాల్గొనాలని ఇతర విద్యార్థులను ప్రోత్సహించారంటూ ఆ నోటీసులో ఆరోపించారు. అయితే.. మరుసటి రోజే ఆ నోటీసును ఉపసంహరించుకున్నట్లు కోర్టుకు తెలిపారు.

# సీఎంపై మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు.. అసెంబ్లీ స్పీకర్ అభ్యంతరం

**హైదరాబాద్,**

సీఎం రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధ్వజమెత్తారు. ఏలేటి చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎంను అవమానపరిచి, ఏకవచనం ప్రయోగిస్తుంటే ఏం చేయాలి? అని ప్రశ్నించారు. మహేశ్వర్ రెడ్డి కూడా ఏకవచనం ప్రయోగిస్తున్నారని అన్నారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కోరారు. సభలో మైక్ ఇస్తే సీఎం రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడటం సరికాదని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఏలేటి ఇలా మాట్లాడటం బాధాకరమని ధ్వజమెత్తారు. సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని భట్టివిక్రమార్క పేర్కొన్నారు.

**మహేశ్వర్ రెడ్డి సీఎంను ఏకవచనంతో మాట్లాడారు: మంత్రి సీతక్క**

సీఎం రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడిన మాటలను వెనక్కు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) అసెంబ్లీలో మంత్రి సీతక్క మాట్లాడారు. పోడియంలో ప్లకార్డులు ప్రదర్శించవద్దనే రూల్ ఉందని తెలిపారు. అయినా బీజేపీ నేతలు పోడియంలోకి వచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారని చెప్పుకొచ్చారు. దళితులను నిరసన తెలిపిన ఎర్రవల్లి ఫాంహౌస్‌ను తు ద్ది చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత మల్లికార్జున ఖర్గే వెళ్లి వచ్చిన చోట బీజేపీ నేతలు కూడా అలాగే శుద్ధి చేశారని ఆగ్రహించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఒకటేనని విమర్శించారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు.

**పంచాయతీరాజ్ చట్టం- 2018 సవరణ బిల్లును ప్రవేశ పెట్టిన మంత్రి సీతక్క**

కాగా, అసెంబ్లీలో పంచాయతీరాజ్ చట్టం- 2018 సవరణ బిల్లును మంత్రి సీతక్క ప్రవేశ పెట్టారు. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం సమీపంలోని నేషనల్ బ్యాంకులో జమ చేసుకునేలా చట్ట సవరణ చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీల సొంత ఆదాయం ట్రెజరీలో జమ చేసినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**అసెంబ్లీ నడవకుండా బీజేపీ సభ్యులు అడ్డుపడుతున్నారు: మంత్రి కోమటిరెడ్డి**

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంను ఏకవచనంతో ఆయన మాట్లాడారని ధ్వజమెత్తారు. మహేశ్వర్ రెడ్డి ఆ వ్యాఖ్యలను వెంటనే వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ నడవకుండా బీజేపీ సభ్యులు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. దళితులు నిరసన తెలిపిన ఎర్రవల్లి ఫాంహౌస్‌ను శు ద్ధి చేసి వారిని అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు తెలంగాణలో దళితులు ఉండవద్దని కోరుకుంటున్నారా అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు.

**అసెంబ్లీలో సబ్జెక్ట్‌పై మాట్లాడే ఆలోచన బీజేపీకి లేదు: మంత్రి శ్రీధర్‌బాబు**

బలహీన వర్గాల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. దళితులు నిరసన తెలిపిన ఎర్రవల్లి ఫాంహౌస్‌ను శుద్ధి చేశారని ధ్వజమెత్తారు. ఇది చాలా పెద్ద సామాజిక సమస్య అని చెప్పారు. మనం ఏ యుగంలో ఉన్నామని.. ఈ విషయంపై బీజేపీ నేతల వైఖరి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మహేశ్వర్ రెడ్డి ఈ విషయంపై ముందు మాట్లాడాలని పట్టుబట్టారు. అసెంబ్లీలో సబ్జెక్ట్‌పై మాట్లాడే ఆలోచన బీజేపీకి లేదని అన్నారు. 22ఏ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కచ్చితంగా చర్చిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

**ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఏమన్నారంటే..**

అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌ను బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తప్పుబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏమైనా ప్రత్యేక రూల్‌బుక్ పెట్టారా.? అని ప్రశ్నించారు. ఏ రూల్ ప్రకారం బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు వేశారని నిలదీశారు. బీఏసీ ప్రకారం సభ నడపాలని డిమాండ్ చేశారు. 22ఏ భూముల అంశంపై సభలో చర్చించాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పట్టుబట్టారు.



# 'ఒకరి చావు కోరడం సమర్థనీయం కాదు'.. కేసీఆర్‌పై వ్యాఖ్యలకు ఎమ్మెల్యే వివరణ

**హైదరాబాద్,**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరణ ఇచ్చారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఒకరి చావు కోరడం ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. ముఖ్యమంత్రిని, దళిత అసెంబ్లీ స్పీకర్‌ను, మహిళా మంత్రులను అసభ్యకరంగా కులాల పేరుతో దూషిస్తూ వ్యక్తిగతంగా బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని.. స్పీకర్‌ను అసభ్యపదజాలంతో దూషించారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కదుపు మండి కేసీఆర్ వెంటనే అసెంబ్లీకి రావాలని, సమస్యలపై చర్చించాలని కోరినట్టు తెలిపారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలని.. కేసీఆర్ కుటుంబ ఒక్కరిదే కాదని ఎమ్మెల్యే అన్నారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎంపై, వారి కుటుంబ సభ్యులపై బూతులు తిడుతున్నారని ఫైర్ అయ్యారు. 'మీ ఇంట్లో కూడా ఆడబిడ్డలు ఉన్నారు కదా. వారి ముందు ఇలా మాట్లాడుతారా. టీవీలలో మీ బూతులు వినలేక మహిళలు చెవులు మూసుకుంటున్నారు. మీ కుటుంబ సభ్యులు కూడా ఆ మాటలు వినలేక తలదించుకుంటున్నారు' అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. అలాగే, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కుమారుడు రాహుల్ గాంధీపై 'ఎక్కడ సచ్చిండు రాహుల్ గాంధీ' అని మూడు రోజుల క్రితం కరీంనగర్‌లో కేటీఆర్ మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా మీడియాకు ఎమ్మెల్యే విడుదల చేశారు.

# కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ కోరుకోలేదు: మహేశ్ గౌడ్

**హైదరాబాద్,**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ కోరుకోలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు(బుధవారం) అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. కేసీఆర్‌కు చెడు జరగాలని ఎమ్మెల్యే హరీశ్ రావు పూజలు చేశారని స్వయంగా కవిత చెప్పారని అన్నారు. తాము ఏరోజూ కేసీఆర్ చెడు కోరుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎవరి చెడునూ కోరుకోదని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం పట్ల వేరే ఆలోచన లేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ బాత్‌రూమ్‌లో జారీ పడితే గ్రీన్ ఛానల్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వైద్యం చేయించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడు ఆరోగ్యం గురించి అడిగిన సంగతి గుర్తులేదా అంటూ నిలదీశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతను కాంగ్రెస్ గౌరవిస్తుందని చెప్పారు. 55 మంది సిబ్బందితో కేసీఆర్ ఫాంహౌస్ దగ్గర ప్రభుత్వం సెక్యూరిటీ పెట్టిందని మహేశ్ వెల్లడించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. రేవంత్ రెడ్డి అభిమాని అని.. ఆ అభిమానంతోనే ఆయన అలా మాట్లాడి ఉండొచ్చన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తీరు దళిత సమాజాన్ని అవమానించే విధంగా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు.. సీపీ సజ్జనార్‌కి ఎంపీ మల్లు రవి ఫిర్యాదు

**హైదరాబాద్,**

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 356, 352 కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌కి ఎంపీ ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌పై.. కేటీఆర్ అసభ్య వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు పరువు నష్టం, అనుచితంగా ఉన్నాయని ఎంపీ ఆరోపించారు. కేటీఆర్‌పై పలు సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేయాలని సీపీ సజ్జనార్‌కి విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా, మీడియా ఆధారాలను భద్రపరచాలని ఎంపీ మల్లు రవి కోరారు.



**అసెంబ్లీ మీద బీఆర్ఎస్ దాడి చేసింది: ఎంపీ మల్లు రవి**

బీఆర్ఎస్ సభ్యులు వ్యక్తి దూషిస్తున్నారని దెబ్బతీస్తున్నారని ఎంపీ మల్లు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా మాజీమంత్రి హరీశ్‌రావు ప్రవర్తన ఉందని ధ్వజమెత్తారు. ఫాంహౌస్ కేంద్రంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కుట్ర చేస్తున్నారని ఆగ్రహించారు. కావాలనే హరీశ్‌రావు రాష్ట్రపతి పాలన కోరుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు ఒకరు స్పీకర్‌ను తిడతారని, మరోకరేమో సీఎంను తిడతారని దుయ్యబట్టారు. ఇంకొకరు పోలీసులతో అసభ్యంగా వ్యవహరిస్తారని మండిపడ్డారు. మహిళా కానిస్టేబుళ్లతో బీఆర్ఎస్ సభ్యులు అసభ్యంగా ప్రవర్తించారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ మీద బీఆర్ఎస్ దాడి చేసిందని అన్నారు. ప్రశ్నించడం వేరు, తిట్టడం వేరని చెప్పారు. అందుకే మాజీ మంత్రి కేటీఆర్‌పై బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో తాను ఫిర్యాదు చేశానని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

# సబితపై పోలీసుల దాడి వీడియోలను గవర్నర్‌కు చూపించాం: కేటీఆర్

**హైదరాబాద్,**

తెలంగాణలో పరిస్థితులను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు వివరించినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈరోజు(బుధవారం) గవర్నర్‌ను బీఆర్ఎస్ నేతలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు, కేసీఆర్ ఇంటి వద్ద కాంగ్రెస్ చావు డబ్బు, తదితర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీకి వెళ్తుంటే నడిరోడ్డుపై అడ్డుకున్నారని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని విమర్శించారు. మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డిపై పోలీసుల దాడి వీడియోలను గవర్నర్‌కు చూపించామన్నారు. ఎమ్మెల్యే సునీత చీరను లాగి దుశ్శాసనపర్వం ఎలా సృష్టించారో చెప్పామని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీ తరహాలోనే బ్లాక్ టీషర్ట్ వేసుకున్నామని చెప్పారు. స్పీకర్ అంటే తమకు గౌరవం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలకే కాదు.. ప్రజాప్రతినిధులకూ అవమానాలే అని అన్నారు. ముఖ్యమంత్రి ప్రేరేపించడం వల్లే మాజీ సీఎం కేసీఆర్ ఇంటి వద్దకు కాంగ్రెస్ శ్రేణులు వేల సంఖ్యలో మోహరించి చావు డబ్బు కొట్టారని గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు. అసెంబ్లీ లోపల జరిగిన విషయాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయినా, బయట జరిగిన అన్ని విషయాలపై విచారణ జరిపిస్తామని గవర్నర్ తమకు హామీ ఇచ్చినట్లు కేటీఆర్ వెల్లడించారు.




# అల్వాల్ చెరువు పరిరక్షణకు విద్యార్థుల శ్రమదానం






**మేడ్చల్, సెప్టెంబర్ 9 (అక్షరకలం):**

చెరువుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో లోయోలా అకాడమీ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు బుధవారం అల్వాల్ చెరువు వద్ద శుభ్రత, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా 'సేవ్ అల్వాల్ లేక్' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తను తొలగించారు. చెరువు పరిసరాల్లో చెత్తను పడేయడం, వ్యర్థాలను డంప్ చేయడం నిషేధించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో చెరువు నీటిని ఉపయోగకరమైన అవసరాలకు వినియోగించుకునేలా చెరువు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బోగేశ్వర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సందీప్, పారిశుధ్య విభాగం అధికారులు ప్రభాకర్, స్వామి, కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ ఎన్.బి. బాబాబు, కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ ఎ. రెక్స్ ఏంజెలియో, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ పీటర్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ స్టీఫెన్ ఆశీర్వాదం పాల్గొన్నారు.

## రుద్ర శివ సాంస్కృతిక సంస్థ ద్వారా జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న నెల్లుట్ల రవీందర్ రావు:

### సమాజ మేలుకోసం విశిష్ట సేవలు అందించిన వారికి గుర్తించి పురస్కారాలు అందించడం గొప్ప విషయం:

### తెలంగాణ శాసనసభ సహాయ కార్యదర్శి బేతి వీరారెడ్డి :

హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం, సెప్టెంబర్ 9,) సమాజం మేలు కోసం విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి ప్రతిభా పురస్కారాలు అందజేయడం గొప్ప విషయమని తెలంగాణ శాసనసభ సహాయ కార్యదర్శి బేతి వీరారెడ్డి పేర్కొన్నారు. రుద్ర శివ సాంస్కృతిక సంస్థ 13 వ వార్షికోత్సవ కార్యక్రమాలు హైదరాబాద్ త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవంలో భాగంగా రుద్ర శివ సాంస్కృతిక సంస్థ ఈసారి జాతీయ ప్రతిభా పురస్కారాన్ని సామాజికంగా, సాంస్కృతికంగా విశేష సేవలు అందించిన నెల్లుట్ల రవీందర్ రావుకు గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ సహాయ కార్యదర్శి బేతి వీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ రంగంలోనైనా విశిష్ట సేవలు అందించే వారికి ఇలా ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న రుద్ర శివ సాంస్కృతిక సంస్థకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ ప్రతిభా పురస్కార సభలో ముఖ్యఅతిథి బేతి వీరారెడ్డి చేతులమీదుగా రుద్ర శివ సంస్కృతిక సంస్థ అందించే జాతీయ ప్రతిభా పురస్కార మెమొంటోను నెల్లుట్ల రవీందర్ రావుకు అందజేసి మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని అభినందించారు. ఈ సందర్భంగా నెల్లుట్ల రవీందర్ రావు మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం నేను అందించిన సేవలను గుర్తించి జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందజేసిన రుద్ర శివ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ఇమ్మనేని శివ నారాయణ గారికి

ముఖ్యఅతిథిగా విచ్చేసిన బేతి వీరారెడ్డి గారికి, రుద్ర శివ సంస్కృతి సంస్థకు చెందిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. రుద్ర శివ సాంస్కృతిక సంస్థ 13వ వార్షికోత్సవాల సందర్భంగా త్యాగరా గానసభ మెయిన్ హాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీకృష్ణ రాయబారం పూర్తి నాటక ప్రదర్శన జరిగింది. ఈ నాటకంలో శ్రీకృష్ణుని పాత్రలో ఎం ఎస్ ఆర్ ఆంజనేయ శర్మ, దుర్యోధనుడిగా పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ,. కర్ణుడిగా మంతోజు శాలువా చారి, వి కర్ణుడుగా బిఎల్ శ్రీరామ్, ద్రోణుడిగా రామ్మోహన్రావు, అశ్వద్ధామ గాడి. జంగయ్య గౌడ్ లు అద్భుతంగా నటించారు. ఇంకా ఈ జాతీయ ప్రతిభా పురస్కార సన్మాన కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ ,రచయిత్రి, ఆధ్యాత్మికవేత్త బి కే అపర్ణ, స్వరరాగ సంస్థ అధ్యక్షులు పి. భాస్కర్ రావు, శివాని జీవిత సాఫల్య పురస్కార గ్రహీత మన్నే సర్వేశ్వరరావు, మార్ఫ్ నెట్వర్క్ గ్లోబల్ ఫౌండర్, సీఈఓ దినేష్ చెరిపల్లి, కళాబంధు మరియు జాతీయ స్విమ్మింగ్ గోల్డ్ మెడలిస్ట్ ఇంద్రసేన యాదవ్, వంశీ క్రృష్ణ,అమృత సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ కొండలరావు, శివాని ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు బాపనపల్లి పరమేశ్వర్, తదితరులు పాల్గొని జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న నెల్లుట్ల రవీందర్ రావును అభినందించారు.

## అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ఉల్లాస్ మేళాలో తెలంగాణ స్టాల్ కు విశేష ప్రశంసలు

**రంగారెడ్డి :అక్షర కలం**

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా జవహర్ బాల్ భవన్, న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ మేళా (ఉల్లాసం మేళా – నవ భారత సాక్షరతా కార్యక్రమం) లో తెలంగాణ రాష్ట్రం స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది.గౌరవ అడిషనల్ సెక్రటరీ మేడం అర్చనా శర్మ అవస్తి ఐఏఎస్ గారు తెలంగాణ రాష్ట్రం స్టాల్ ను సందర్శించి, తెలంగాణలో ఉల్లాస్ పనితీరు బాగా ఉన్నదని ప్రశంసించారు. తెలంగాణలోని లంబాడీ జానపద సంస్కృతి, స్థానిక గిరిజన సాక్షరతా కార్యకలాపాలను వీక్షించి, మహిళా వాలంటీర్లు నిర్వహిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలను అభినందించారు.గౌరవ సిఎన్ సీ ఎల్ ప్రొఫెసర్ ఉషా శర్మ గారు మాట్లాడుతూ, ఉన్నత విద్యా విద్యార్థులను సైతం ఉల్లాస్ వాలంటీర్స్ గా తీసుకొని వారి ద్వారా అక్షరాస్యత అభివృద్ధికి కృషి చేయమని తెలిపారు.



**సక్సెస్ స్టోరీ – రాజేశ్వరి అభినందన:**

కాశిపేట్ మండలంలోని లంబడీ తాండాకు చెందిన వాలంటీర్ రాజేశ్వరి 312 మంది గ్రామస్థులను అక్షరాస్యులుగా చేసినందుకు గాను, అదనంగా 32 మందికి ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ నేర్పించినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ సక్సెస్ స్టోరీగా ఇంటర్వ్యూ తీసుకోవడం జరిగింది.

**సాంస్కృతిక కార్యక్రమాలు:**

తదుపరి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా లంబాడీ నృత్య ప్రదర్శన, బతుకమ్మ, బోనాలు, పోతురాజు ప్రదర్శన మొదలైనవాటిని డెప్యూటీ డైరెక్టర్ పురుషోత్తం గారి ఆధ్వర్యంలో డి ఆర్ పి శాంఖరి, శైలజ, రాజేశ్వరి, కవిత, జ్యోతి, భూమమ్మ, రాజు, హరి లాల్ ప్రదర్శించారు.డెప్యూటీ డైరెక్టర్ జనరల్ మొహమ్మద్ నుమాన్ గారు మాట్లాడుతూ, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి ఉల్లాస్ ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని తెలిపారు. వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, విభిన్న పద్ధతులు ఈ మేళా ద్వారా వీక్షించడం వలన వారి పద్ధతులు, కార్యక్రమాలు మనం కూడా పాటించడం వలన అవుట్ పుట్ మెరుగు అవుతుందని తెలియజేశారు.రంగారెడ్డి జిల్లా డెప్యూటీ డైరెక్టర్ అనిత మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఢిల్లీలో ఉల్లాస్ సంబరాలలో ఎన్నో రాష్ట్రాల సక్సెస్ స్టోరీలు విన్న తర్వాత ఏర్పడిన ఉత్సాహంతో తెలంగాణ టీం ఉల్లాస్ కార్యక్రమంలో మరింత ఉత్సాహంగా పాల్గొంటుందని తెలిపారు.

-- అధికారిక సమాచారం --

కే.అనిత, ఉప సంచాలకులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

## కాళోజీ నారాయణరావు 112వ జయంతి



**రంగారెడ్డి: అక్షర కలం**

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి హాజరై కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానం, వారి కష్టాలు, ఆకాంక్షలను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిన ప్రజాకవి అని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని, కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ జయంతిని నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. తెలంగాణ మాండలిక భాషకు, ప్రజల యాసకు కాళోజీ విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. సమాజంలోని అసమానతలు, అన్యాయాలపై తన రచనల ద్వారా ప్రశ్నించిన కాళోజీ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలుగు భాషను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ అధికారి కేషు రామ్, కలెక్టరేట్ ఏ.ఓ సునిల్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

**– ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ**




**మేడ్చల్, సెప్టెంబర్ 9 (అక్షరకలం):**

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి 73వ జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మల్లారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్, పార్టీ నాయకులు సందీప్ గౌడ్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, అలీ, రఘుపతి రెడ్డి, విష్ణుచారి, సుశాంత్ రెడ్డి, ప్రభాకర్, శైలేందర్, దగ్గు పవన్, అవుతార్ తదితరులు

# సిపిఎస్ సమస్యలపై అధ్యయన కమిటీ ఏర్పాటును తీవ్రంగా ఖండిస్తున్నాం

### కర్ణాటక కన్నా ముందే ఓపీఎస్ ను పునరుద్ధరించాలి

### సీఎం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలి

### 2.68 లక్షల ఉద్యోగ-ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలి

### సీపీయస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఈరోజు అనగా 09.09.2026 న చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన సెక్రెటరేట్ లో జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ఇతర సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో తీసుకున్న తీర్మానాలలో సిపిఎస్ కు సంబంధించిన వివిధ సమస్యలను అధ్యయనం చేయడానికి పే రివిజన్ కమిషన్ నిపుణులు, అధికారులు మరియు సంఘాల సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తాము అని స్పెషల్ చీఫ్ సెక్రటరీ బెన్హర్ మహేష్ దత్ ఎక్కా పత్రిక ప్రకటనను తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం జోగులాంబ జిల్లా శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ–పక్క రాష్ట్రం కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో సిపిఎస్ రద్దు చేస్తామని సెప్టెంబర్ 5న అక్కడి ఉప ముఖ్యమంత్రి పరమేశ్వర గారు ప్రకటించడం జరిగింది.

మరి ఇక్కడ ఎందుకు సిపిఎస్ రద్దు పై అధ్యయన కమిటీ... కర్ణాటక సీఎం ప్రకటన దక్షిణ భారతదేశంలోని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో కొత్త ఆశలు చిగురింపజేసిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కర్ణాటక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే, కర్ణాటక కంటే ముందే తెలంగాణలో సీపీఎస్ ను రద్దును అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నా రు. తెలంగాణ ఉప ముఖ్య మంత్రి ఆర్థిక మంత్రి భట్టి విక్ర మార్క అచ్చంపేట పాదయాత్ర సందర్భంగా సీపీఎస్ను రద్దు చేస్తామని ఇచ్చిన స్పష్టమైన హామీలను ఉద్యోగులకు ఇచ్చిన మాటలను నమ్మి ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచారని, ఆ నమ్మకాన్ని కాపాడే బాధ్యత సీఎం రేవంత్రెడ్డిపై ఉందని గుర్తుచేశారు. ఇటీవల ఆగస్టు 23న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన జనజాగరణ సభలో 2.68 లక్షల కుటుంబాల తరపున ఉద్యోగులు తమ ఆకాంక్షను చాటిచెప్పారని వివరించారు. ప్రస్తుతం సీపీఎస్ ఉద్యోగుల పదవీ విరమణలు వేగంగా పెరుగుతున్నాయని, దశాబ్దాల పాటు సేవ చేసిన వారికి నెలకు రూ.5,000 కూడా రాని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ని అమలు చేయాలని కమిటీలు అనుకుంటూ కాలయాపన చేయకూడదని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి , జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చాతుర్మాస మహోత్సవాల్లో పాల్గొన్న సరిత తిరుపతయ్య

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ధరూర్ మండల కేంద్రంలోని పెద్దచింతరేవుల గ్రామంలో పదిహేనవ శతాబ్దం నాటి వ్యాసరాయల వారి కాలంలో స్వయంభువుగా వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న నలభై ఎనిమిదవ చాతుర్మాస మహోత్సవాల్లో గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, మాధ్వాచార్యుల ఆధ్వర్యంలో ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతం, సుగంధ ద్రవ్యాలతో శ్రీ ఆంజనేయస్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం సరిత తిరుపతయ్య వరుణ యాగంలో పాల్గొన్నారు. ఉడిపి పలిమార్ మఠ పీఠాధిపతులు శ్రీ వెయ్యి ఎనిమిది శ్రీ విద్యాధీశ తీర్థ శ్రీపాదులవారు, శ్రీ వెయ్యి ఎనిమిది శ్రీ విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదులవారి దివ్య సన్నిధిలో శాస్త్రోక్తంగా నిర్వహించిన సుదర్శన చక్ర మండల పూజలో ఆమె పాల్గొన్నారు. శ్రీకృష్ణుని దివ్యాయుధమైన సుదర్శన చక్రానికి పీఠాధిపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు సరిత తిరుపతయ్యకు పట్టువస్త్రాలు సమర్పించి ఘనంగా సత్కరించారు. ఆమె వెంట వచ్చిన కార్యకర్తలు, భక్తులకు తీర్థప్రసాదాలు, మంత్రాక్షతలు, ఫలాలు పంపిణీ చేశారు. వేద పండితులు భక్తులకు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు, సర్పంచులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# పెరుగుతున్న సైబర్ మోసాలు

**నేటి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఏదో ఒకచోట ఏదో ఒక రకంగా వినియోగదారులు, ప్రజలు సైబర్ దాడులకు గురై మోసపోతూనే ఉన్నారు. తాజాగా.. మెటా సంస్థకు చెందిన ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు మోసగాళ్లు ఇతరుల పోస్టులపై కావాలనే తప్పుడు కాపీరైట్ ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ తర్వాత వాటిని వెనక్కి తీసుకోవాలంటే డబ్బులు ఇవ్వాలంటూ బెదిరిస్తున్నారు. పదేపదే ఇలాంటి ఫిర్యాదులు వస్తే తమ ఖాతాలు శాశ్వతంగా బ్లాక్ అవుతాయనే భయంతో యూజర్లు వాళ్లు అడిగినంత ఇచ్చుకుంటున్నారు. 15 లక్షల మంది ఫాలోవర్లు ఉన్న ఒక ఇన్‌స్టాగ్రామ్ యూజర్, తన ఖాతాను కాపాడుకోవడానికి ఒక మోసగాడికి 50 డాలర్లు (రూ. 4700) చెల్లించినట్లు బీబీసీకి తెలిపారు. మెటా అప్పీల్ ప్రక్రియకు వారాల సమయం పడుతుందని, ఆ ప్రాసెస్‌లో వెళ్తే తనకు గతంలో వేల రూపాయల ఆదాయం పోయిందని ఆయన అన్నారు. "ఈ పరిస్థితి బాధితులకు ఎంత ఇబ్బందిగా ఉంటుందో మాకు అర్థమవుతోంది, ఇలాంటివి జరగకుండా నిరోధించేలానే మా వ్యవస్థలను తీర్చిదిద్దాం" అని మెటా ప్రతినిధి వివరించారు. "మా విచారణ తర్వాత, సదరు కంటెంట్‌ను మళ్లీ యథాస్థితికి తెచ్చాం. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఖాతాలకు అదనపు భద్రతను కూడా కల్పించాం" అని తెలిపారు.**

కానీ, ఏది నిజమైన ఫిర్యాదో, ఏది నకిలీదో గుర్తించడంలో మెటా పనితీరు పేలవంగా ఉందని క్రియేటర్లు అంటున్నారు. నెలవారీ ఫీజు చెల్లించే క్రియేటర్ల అప్పీళ్లకు తప్ప, సాధారణ యూజర్ల ఫిర్యాదులకు సంస్థ త్వరగా స్పందించడం లేదని వారు బీబీసీతో చెప్పారు. 'లాస్ట్ ఇన్ టైమ్ హిస్టరీ' అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ పాత చారిత్రక చిత్రాలను పోస్ట్ చేస్తూ ఉంటుంది. దీనికి 15 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. దీనిని నడిపే ఓలి (పూర్తి పేరు చెప్పడానికి ఇష్టపడలేదు), తాను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న చిత్రాలను లేదా హక్కుదారుల అనుమతి ఉన్నవాటినే పోస్ట్ చేస్తున్నట్లు బీబీసీకి చెప్పారు. అయినా సరే, ఈ ఏడాదిలో అతనికి ఇప్పటివరకు డజన్ల కొద్దీ "స్పష్టంగా నకిలీ" కాపీరైట్ ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులు వచ్చిన వెంటనే మెటా వాటి వాస్తవాన్ని చెక్ చేయదు. కాబట్టి ఎవరి ఖాతాపైనైనా ఇలా వరుసగా ఫిర్యాదులు వస్తే వాళ్ల అకౌంట్ తాత్కాలికంగా ఆగిపోతుంది. ఒకే ఈమెయిల్ ఐడీ నుంచి ఒకేసారి తన పలు పోస్టులపై కాపీరైట్ స్ట్రైక్స్ వస్తున్నాయని ఓలి చెప్పారు. ఆ తర్వాత ఆ ఫిర్యాదు చేసిన వ్యక్తి, టెలిగ్రామ్ లాంటి ప్రైవేట్ మెసేజింగ్ యాప్‌లోకి రమ్మని మెసేజ్ చేస్తాడు. "వాళ్లు కొంత డబ్బు డిమాండ్ చేస్తారు" అని ఓలి తెలిపారు. ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలంటే సాధారణంగా కొన్ని వందల డాలర్లు అడుగుతారని చెప్పారు. డబ్బు అడగడం లేదా భవిష్యత్తులో మరిన్ని కాపీరైట్ ఫిర్యాదులు చేస్తామని బెదిరించడం లాంటి మెసేజీలను బీబీసీ కూడా పరిశీలించింది. ఇన్‌స్టాగ్రామ్ తాత్కాలికంగా ఆపేసిన తన అకౌంట్‌ను తిరిగి తెచ్చుకోవడానికి ఓలి చివరికి ఒక మోసగాడికి క్రిప్టోకరెన్సీ రూపంలో 50 డాలర్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఇలా డబ్బులు ఇస్తే నేరగాళ్లను ప్రోత్సహించినట్లే అవుతుందని, కాబట్టి డబ్బులు ఇవ్వొద్దని పోలీసులు బాధితులకు సూచిస్తున్నారు. మెటాను సంప్రదించి ఖాతాను వెనక్కి తెచ్చుకోవాలంటే వారాల కొద్దీ సమయం పడుతుంది కాబట్టి, వేగంగా పనైపోతుందనే ఉద్దేశంతోనే తాను "చివరి ప్రయత్నంగా" డబ్బు కట్టానని ఓలి అన్నారు. కానీ డబ్బు ఇచ్చిన వెంటనే మళ్లీ అతనికి కాపీరైట్ స్ట్రైక్స్ వచ్చాయి. "అదే అత్యంత బాధాకరమైన విషయం" అన్నారు ఓలి. "మనల్ని అంతలా టార్చర్ చేసినవాళ్లకే డబ్బులు సమర్పించుకోవడం, ఆ వెంటనే మళ్లీ వాళ్లు అదే పని చేయడం మనకు ఎంతో నరకంగా అనిపిస్తుంది" అన్నారు. కాపీరైట్ దావాలు ఎక్కువగా రావడంతో ఓలి ఖాతాకు మానిటైజేషన్ ఆగిపోయింది. అంటే, అతని పోస్టులు ఎంత వైరల్ అయినా ఇన్‌స్టాగ్రామ్ నుంచి అతనికి నయాపైసా రాదు. "ఇది వేధింపుల కాదా అని నిరూపించడానికి లేదా అసలు ఏం జరుగుతుందో కనిపెట్టడానికి (మెటా నుంచి) వ్యవస్థలో కనీస విచారణ కూడా జరగడం లేదు" అని ఓలి అన్నారు. చాలా మంది ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు కూడా ఇలాంటి అనుభవాలనే పంచుకున్నారు. "క్రియేటర్ల కోసమే తాము ఉన్నామని మెటా పైకి చెబుతున్నప్పటికీ, ఈ




ప్రాసెస్‌లో వాళ్లు కనీస సాయం కూడా చేయలేదు. పైగా కస్టమర్ సపోర్ట్ కోసం డబ్బులు కట్టమంటారు" అని 'మోర్బిడ్ క్యూరియాసిటీ' పేజీని రన్ చేస్తున్న అభిన్ టామ్ సెబాస్టియన్ అన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'బ్లూ టిక్' (వెరిఫైడ్) కావడానికి మెటా నెలవారీ ఫీజు వసూలు చేస్తుంది, దీనివల్ల లైవ్ చాట్ ద్వారా 24 గంటలు కస్టమర్ సపోర్ట్ దొరుకుతుంది. "నాకు రావాల్సిన అత్యంత కీలకమైన బ్రాండ్ కాంట్రాక్ట్‌లు వేరే క్రియేటర్ చేతికి వెళ్లిపోవడంతో నేను కోలుకోలేని దెబ్బ తిన్నాను. ఇలాంటివి మళ్లీ జరగవని చెప్పి మెటా నుంచి నాకు ఎలాంటి భరోసా గానీ సపోర్ట్ గానీ దొరకలేదు" అని సెబాస్టియన్ అన్నారు. కాగా, అసలైన కాపీరైట్ హక్కుదారులు లేదా వాళ్లు నియమించుకున్న ప్రతినిధులు మాత్రమే కాపీరైట్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేయగలరని ఇన్‌స్టాగ్రామ్ చెబుతోంది. బాధితులు నేరుగా ఆ హక్కుదారులనే సంప్రదించాలని సూచిస్తోంది. ఏదైనప్పటికీ ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు పై చర్యలు తీసుకోవాలి

### బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తలారి ప్రవీణ్ డిమాండ్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 09:

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు అత్యంత ఖండనీయమైనవి ఇది కేవలం స్పీకర్ పై దాడి కాదు భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తలారి ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అసభ్యకరమైన అనుచితమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నత రాజ్యాంగబద్ధమైన పీఠాన్ని అవమానించే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిన చర్య అని అన్నారు. దళిత నాయకత్వం ఎదుగుదలను జీర్ణించుకోలేక రాజ్యాంగ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోవడం పార్టీలకు దళిత వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. స్పీకర్ ని మాత్రమే కాకుండా ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు ఇలాంటి మాటలు ప్రతి తెలంగాణ పౌరుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి భారతదేశ చట్టసభల చరిత్రలో ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొంటూ రాజకీయాలకు అతీతంగా ప్రతి ప్రజాస్వామ్యవాది ఈ ఘటనను ఖండించాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్సీ నే పంతో ఇలాంటి వ్యాఖ్యలు చేసిన తాత మధు ఎమ్మెల్సీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. సభా మర్యాదను



ఉల్లంఘించిన కఠిన చట్టపరమైన సభాపరమైన చర్యలు తీసుకోవాలి గౌరవ స్పీకర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు.

## దళితుల నిరసన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం హేయమైన చర్య

### దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

### దళిత వ్యతిరేక వైఖరిని వీడాలి.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అంబేద్కర్ కాళ్లు మొక్కి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 09:

దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తే ఎంతమాత్రం సహించేది లేదని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ హెచ్చరించారు. ఎర్రవల్లి వద్ద దళిత సోదరులు తమ సంప్రదాయ వృత్తిలో భాగంగా డప్పులు కొడుతూ నిరసన తెలిపిన ప్రాంతాన్ని పసుపు, బండారి నీళ్లతో శుద్ధి చేయడం తీవ్రంగా ఖండించదగిన, దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించే చర్య అని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనపై పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దళితులు నిరసన తెలిపిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ / ఎస్టీ (అట్రాసిటీ) చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని, నిరసనల్లో డప్పులు వాయించడం కొత్తేమీ కాదని పేర్కొన్నారు. దళితులు నడిచిన, నిరసన తెలిపిన ప్రదేశాన్ని శు



ద్ధి చేయడం అంటే దళితులను మాత్రమే కాకుండా యావత్ సమాజాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో దళితులకు అన్యాయంగ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన అనేక హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి మాట తప్పారని, మూడెకరాల భూమి, దళిత బంధు, హామీల విషయంలో దళితులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. దళిత ఉపముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను పదవి నుంచి తొలగించిన తీరును కూడా వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో దళితులకు సముచిత గౌరవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాపాలనలో దళితులకు సముచిత గౌరవం, ప్రాధాన్యత లభిస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. దళిత నాయకుడిని ఉపముఖ్యమంత్రి స్థానంలో నియమించడంతో పాటు శాసనసభ స్పీకర్ పదవి, కేబినెట్‌లోనూ దళితులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని పేర్కొన్నారు. ఈ రాష్ట్రని 10 సంవత్సరాలు పాలించి మరక చేసేందుకు మీ పై ఎం నీళ్లు చల్లాలి అని అన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ సోషల్ మీడియా అడ్డు పెట్టుకొని ఇష్టం ఇచ్చినట్లు వేదరస్తే తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ క్షమాపణ చెప్పాలి. దళితుల సోదరులను కేవలం ఓట్ల గురించి వాడుకుంటు వారిని అవమాన పరుస్తూ ఉన్నారని అన్నారు. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘటనలపై దళితులపై వివక్ష చూపే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పూజల హరికృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, బొమ్మల యాదగిరి, మైనారిటీ కలి కలియముద్దీన్ అహ్మద్, దాస అంజన్న, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, మైనారిటీ జిల్లా అధ్యక్షులు రషద్, ఎర్రమహేందర్, వాహబ్, గుర్రం అంజిరెడ్డి, రిక్కల మహేందర్ రెడ్డి, మేరుగు రాజు, బొమ్మల ప్రవీణ్, నరేష్, సంతోష్, మైనార్టీ జిల్లా నాయకులు, దళిత నాయకులు, నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ లో ఓపెన్ - హార్ట్ సర్జరీ అవసరం లేకుండా ఇన్వాసివ్ మిట్రాక్లిప్ ప్రొసీజర్ ద్వారా అరుదైన శాస్త్ర చికిత్స- "డాక్టర్, కళా జితేందర్ జైన్"

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ డాక్టర్ కళా జితేందర్ జైన్ మాట్లాడుతూ గుండె మరియు ఊపిరితిత్తుల సమస్యలతో అత్యంత విషమ స్థితిలో ఉన్న 60 ఏళ్ల పేషెంట్‌కు , యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ మరియు పల్మోనాలజీ బృందాలు విజయవంతంగా 'మినిమల్లీ ఇన్వాసివ్ మిట్రాక్లిప్' ప్రొసీజరును చేసి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించాయి . ఆ పేషెంట్ దాదాపు మూడు వారాలుగా వెంటిలేటర్ సపోర్ట్‌పై ఉన్నారు . అంతేకాకుండా , తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్ (ఎం ఆర్-



గుండె కవాటం సమస్య)తో బాధపడుతున్నారు . దీనివల్ల ఆయనకు పదే పదే హార్ట్ ఫెయిల్యూర్ సమస్య ఎదురైంది . పేషెంట్ గుండెలోని మిట్రల్ వాల్వ్ సరిగ్గా మూసుకోకపోవడం వల్ల , రక్తం వెనక్కి ప్రవహించి గుండెపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది . పేషెంట్ యొక్క విషమ పరిస్థితి , ఊపిరితిత్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని , డాక్టర్లు మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిని ఎంచుకున్నారు . ఓపెన్ – హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే మిట్రల్ రిగర్గిటేషన్‌ను తగ్గించే ఈ 'మిట్రాక్లిప్' ప్రొసీజర్‌ను కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళా జితేందర్ జైన్ మరియు కార్డియాలజీ బృందం, సీనియర్ కన్సల్టెంట్ (క్లినికల్ & ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ) డాక్టర్ వి. నాగార్జున మాటూరు మరియు క్రిటికల్ కేర్ బృందంతో సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా పూర్తి చేశారు . పేషెంట్ పరిస్థితి చాలా విషమంగా ఉండటం , తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్ , ఊపిరితిత్తుల సమస్యలు ఉండటం , అలాగే కొన్ని వారాల పాటు వెంటిలేటర్ పైనే ఉండటం వల్ల ఇది చాలా సవాలుతో కూడుకున్న కేసు . ఇలాంటి హై - రిస్క్ పేషెంట్లకు , సాధారణ ఓపెన్ – హార్ట్ సర్జరీకి బదులుగా మిట్రాక్లిప్ లాంటి మినిమల్లీ ఇన్వేసివ్ విధానం ఒక మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది . ఈ ప్రోసీజర్ విజయవంతం కావడంతో పేషెంట్ గుండె పరిస్థితి మెరుగుపడింది . అలాగే పెద్ద సర్జరీ వల్ల వచ్చే ప్రమాదాలను నివారించి , "పేషెంట్ త్వరగా కోలుకునేలా చేయగలిగాము," అని అన్నారు . ఈ ప్రొసీజర్ తర్వాత , పేషెంట్ ఆరోగ్య పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. చికిత్స జరిగిన కేవలం నాలుగు రోజులకే ఆయనను హాస్పిటల్ నుండి విజయవంతంగా డిశ్చార్జ్ చేశారు . యశోద హాస్పిటల్స్ యొక్క మల్టీడిసిప్లినరీ విధానం , అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాక్ సామర్థ్యాలు , అలాగే కార్డియాక్, పల్మనరీ మరియు క్రిటికల్ కేర్ విభాగాల సమన్వయంతో అత్యంత సంక్లిష్టమైన , హై-రిస్క్ గుండె పేషెంట్లకు సైతం మెరుగైన చికిత్స అందించగల సత్తాకు ఈ విజయమే ఒక నిదర్శనం అని అన్నారు . ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ప్రతి నెల 2వ – 4వ బుధవారాలు అందుబాటులో ఉంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్స్ డి. బాలరాజు , డి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తక్కువ తూకంతో వంటనూనె విక్రయాలు.. వినియోగదారుల జేబుకు చిల్లు

### లీటర్ పేరుతో 750 గ్రాములేనా?

### అధికారుల తనిఖీలు ఎక్కడ?

గద్వాల టౌన్ అక్షరకలం:

జోగులాంబ గద్వాల జిల్లాలో వంటనూనె విక్రయాలపై వినియోగదారుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లీటర్ ప్యాకెట్ పేరుతో మార్కెట్లో విక్రయిస్తున్న కొన్ని ప్యాకెట్లలో నిర్ణీత పరిమాణం కంటే తక్కువ నూనె ఉంటోందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పామ్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ల విషయంలో తూకం, పరిమాణంపై స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు. సాధారణంగా ఒక లీటర్ అంటే 1,000 మిల్లీలీటర్లు. వంటనూనె సాంద్రతను బట్టి ఒక లీటర్ నూనె బరువు సుమారు 900 గ్రాములకుపైగా ఉండే అవకాశం ఉంది. అయితే జిల్లాలోని కొన్ని కిరాణా దుకాణాల్లో 730 నుంచి 750 గ్రాముల వరకు మాత్రమే నూనె ఉన్న ప్యాకెట్లను 'లీటర్' పేరుతో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్కువ పరిమాణంలో ఉన్న ప్యాకెట్లను తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు చూపుతూ వినియోగదారులను ఆకర్షిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై దుకాణదారులను ప్రశ్నిస్తే, కంపెనీల నుంచే ప్యాకింగ్‌లో సరుకు వస్తోందని, తాము కూడా అదే విధంగా విక్రయిస్తున్నామని సమాధానం ఇస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. దీంతో వినియోగదారులను మోసం చేస్తున్నది రిటైలర్లా? లేక సరఫరా చేస్తున్న తయారీదారులా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### ధర తక్కువ.. పరిమాణం కూడా తక్కువ

ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో 750 గ్రాముల నూనె ప్యాకెట్‌ను సుమారు రూ.130 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో ఎక్కువ పరిమాణం ఉన్న ప్యాకెట్లకు మార్కెట్ ధర అనుగుణంగా మారుతుంది. ధర తక్కువగా ఉందనే భావనతో కొనుగోలు చేస్తున్న వినియోగదారులు వాస్తవంగా ఎంత పరిమాణం నూనె పొందుతున్నారనే విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉందని వినియోగదారుల సంఘాలు సూచిస్తున్నాయి. ముగ్గురు, నలుగురు సభ్యులు ఉన్న కుటుంబానికి నెలకు సగటున 4 నుంచి 5 ప్యాకెట్ల నూనె అవసరమైతే, ప్రతి ప్యాకెట్‌లో పరిమాణం తగ్గడం వల్ల నెలవారీ వినియోగం పెరిగే అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నామనే భావన ఉన్నప్పటికీ, చివరికి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.



### అధికారుల తనిఖీలు ఎక్కడ?

జిల్లాలో రోజువారీగా భారీ స్థాయిలో వంటనూనె విక్రయాలు జరుగుతున్న నేపథ్యంలో ప్యాకెట్లపై ముద్రించిన నికర పరిమాణం (నెట్ క్వాంటిటీ), గరిష్ఠ చిల్లర ధర (ఎమ్మార్పీ), తయారీదారు వివరాలు, ప్యాకింగ్ వివరాలు తదితరాలను అధికారులు పరిశీలించాలని వినియోగదారులు కోరుతున్నారు. అలాగే అనుమానం ఉన్న ప్యాకెట్లను అధికారికంగా తూకం వేసి, లేబుల్‌పై పేర్కొన్న పరిమాణం, వాస్తవ పరిమాణాన్ని సరిపోల్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మార్కెట్లో జరుగుతున్న అపోహలకు అధికారులు స్పష్టత ఇవ్వాలని వినియోగదారులు కోరుతున్నారు. వంటనూనె ప్యాకెట్ల పరిమాణంపై జిల్లా తూనికలు–కొలతలు, పౌరసరఫరాలు, ఆహార భద్రత శాఖల అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# సీఎస్కే కెప్టెన్ మార్పు తప్పదా?

జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత సారథి రుతురాజ్ గైక్వాడ్‌ను తప్పించి, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌కు పగ్గాలు అప్పగించాలని ఫ్రాంచైజీకి సూచించారు. గత మూడు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా ప్లేఆఫ్స్ అర్హత సాధించడంలో విఫలమైంది. మరోవైపు 2026 సీజన్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత ప్రదర్శన కూడా తీవ్ర విమర్శలకు దారితీసింది. పవర్‌ప్లేలో అత్యంత తక్కువ స్ట్రైక్ రేట్ నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచిన రుతురాజ్, 28 సగటుతో కేవలం 337 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ క్రమంలో శాంసన్ జట్టులోకి రావడంతో నాయకత్వ బాధ్యతలు ఆయనకే అప్పగించాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. సీఎస్కే ఎప్పుడూ స్థిరత్వానికి ప్రాధాన్యమిస్తుందని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోదని గుర్తుచేసిన రమేశ్.. తాజా పరిస్థితుల దృష్ట్యా మార్పు అనివార్యమని పేర్కొన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మాట్లాడిన ఆయన.. "కెప్టెన్సీ మార్పు అవసరమా లేదా అనే అంశంపై సీఎస్కే పలు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు కనిపిస్తోంది. సంజూ శాంసన్ ఒక అద్భుతమైన టీమ్ ప్లేయర్ కాబట్టి అతడి పేరును తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ఒకవేళ కెప్టెన్సీని మార్చాలనుకుంటే శాంసన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌లకు సారథ్యం వహించిన సంజూ 33 విజయాలు సాధించి, 50 శాతం విజయాల రేటును కలిగి ఉన్నాడు. అతని కెప్టెన్సీలోనే రాజస్థాన్ రాయల్స్ ఫైనల్‌కు చేరడంతో పాటు మరోసారి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అయితే కేవలం సంజూను కెప్టెన్ చేసినంత మాత్రాన ట్రోఫీ గెలవలేరు, జట్టులో మరికొన్ని అంశాలను కూడా మార్చాల్సి ఉంది" అని విశ్లేషించారు. మరోవైపు మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ కూడా గతంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "రుతురాజ్ నుంచి కెప్టెన్సీ బాధ్యతలను తప్పిస్తే అతడు బ్యాటర్‌గా మరింత స్వేచ్ఛగా, మెరుగ్గా రాణించగలడు. అతనిపై నుంచి నాయకత్వ భారాన్ని తొలగించడం ఎలాంటి కఠిన నిర్ణయం కాదు. అది ఆటగాడితో పాటు ఫ్రాంచైజీకి కూడా మేలు చేస్తుంది" అని బద్రీనాథ్ పేర్కొన్నారు.







# ప్రిన్స్ యాదవ్ పై బీసీసీఐ ఫోకస్!

ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి అతడికి ఇప్పటివరకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ రాలేదు. రాబోయే అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్, 2026 ఏషియన్ గేమ్స్ కోసం ఎంపిక చేసిన స్క్వాడ్స్‌లో బుమ్రా పేరు ఉన్నా, అతడి పాల్గొనడం ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని సమాచారం. ఇంగ్లాండ్‌తో జూలై 16న జరిగిన రెండో వన్డేలో బుమ్రా మోకాలికి మరోసారి ఇబ్బంది ఎదురైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంతకాలంగా వేధిస్తున్న మోకాలి సమస్య మరింత పెరిగినట్లు సమాచారం. ఆ మ్యాచ్ తర్వాత అతడు బౌలింగ్ చేయలేదు. ప్రస్తుతం రికవరీ ప్రక్రియ కొనసాగుతోంది. తను టీమిండియా లోకి ఎప్పుడు వస్తాననేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. బుమ్రా రీఎంట్రీ తేదీపై స్పష్టత లేకపోవడంతో సెలెక్టర్లు బ్యాకప్ ప్లాన్‌పై దృష్టి పెట్టినట్లు తాజా నివేదిక పేర్కొంది. ఈ క్రమంలో పేసర్ ప్రిన్స్ యాదవ్‌ను ప్రాబబుల్ బ్యాకప్‌గా గుర్తించినట్లు సమాచారం. బుమ్రాతో పాటు నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా కూడా ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. వీరికి వారం రోజుల పాటు మ్యాచ్ సిమ్యులేషన్ టెస్టులు నిర్వహించే అవకాశం ఉంది. ఈ పరీక్షల్లో ఫిట్‌నెస్ నిరూపించుకున్న తర్వాత సెప్టెంబర్ 10న ఢిల్లీ చేరే టీమ్‌తో కలిసే అవకాశం ఉంటుందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. బుమ్రా విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరుపై మాజీ ఇండియా బ్యాటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. గత ఏడాది జనవరిలో బుమ్రాకు ఎదురైన వెన్ను గాయం తర్వాత అతడి వర్క్‌లోడ్‌ను జాగ్రత్తగా మేనేజ్ చేస్తున్నా, వరుసగా ఫిట్‌నెస్ సమస్యలు రావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నాడు. బుమ్రా విషయంలో నిర్ణయాలు తీసుకునేది కెప్టెన్, కోచ్, సెలెక్టర్లేనని, అయినప్పటికీ తను టీమిండియాలో రెగ్యులర్ గా ఆడటం లేదని బద్రీనాథ్ అన్నాడు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేవలం ఆటగాడి శారీరక పరిస్థితి, అతడు ఏ మ్యాచ్‌లకు ఆడే స్థితిలో ఉన్నాడో సమాచారాన్ని మాత్రమే అందిస్తుందని తెలిపాడు. బుమ్రా ఒక్కడే కాదు. నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, సాయి సుదర్శన్ కూడా ప్రస్తుతం గాయాల కారణంగా ఆటకు దూరంగా ఉన్నారు. దీంతో కీలక సిరీస్‌లకు ముందు ఇండియా టీమ్ ఫిట్‌నెస్ పరిస్థితిపై ఆసక్తి నెలకొంది. మరోవైపు ప్రపంచకప్ మరో ఏడాది మాత్రమే సమయం ఉండటంతో బుమ్రా ఫిట్ నెస్ సాధించకపోవడం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# 'డెలులు' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి

ప్రస్తుతం యువతలో బాగా ట్రెండ్ అవుతున్న 'డెలులు' అనే పదమే టైటిల్‌గా తెరకెక్కుతున్న చిత్రం 'డెలులు'. క్రియేటివ్ లాంచ్‌ప్యాడ్ బ్యానర్‌పై సంకీర్త్ కొండ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతం కస్తూరి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ రాజ్‌కుమార్ కథ, అదనపు సంభాషణలు అందించగా.. రెష్మిత్ ఎస్. కౌశిక స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశారు. టైటిల్ నుంచే విభిన్నంగా అనిపిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. యువతరం నటీనటులతో తెరకెక్కుతున్న 'డెలులు' మూవీ టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒక నిమిషం 32 సెకండ్ల నిడివి ఉన్న ఈ టీజర్.. 'బ్రేకప్ దేవా' అనే డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు, పాత్రల మధ్య జరిగే సరదా సంభాషణలు టీజర్‌కు మంచి ఫన్ టచ్‌ను తీసుకొచ్చాయి. టీజర్‌లోని పలు డైలాగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. 'ఆడదానివైన నువ్వు.. చీప్‌గా ఓ మగాడి కోసం మారతావా అంటావా.. సెల్ఫ్ రెస్పెక్ట్ లేదా నీకు', 'నువేమైనా ఫాదర్ ఆఫ్ ఇండియానా?', 'నువ్వు అత్తాపూర్‌కు రారా.. నీళ్ల ట్యాంకర్ దగ్గర ఆడోళ్లతో కొట్టిస్తా', 'కుక్కకు పుట్టినవా నువ్వు' వంటి డైలాగ్స్ టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఈ డైలాగ్స్, కామెడీ సన్నివేశాలు సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఓ ఇంటి నేపథ్యంలో చోటుచేసుకునే సరదా సంఘటనలు, పాత్రల మధ్య కెమిస్ట్రీ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కామెడీతో పాటు కుటుంబ ప్రేక్షకులను అలరించే అంశాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఇచ్చినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. మొత్తంగా టీజర్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌కు మంచి స్పందన రాగా.. తాజాగా వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. సాంకేతికంగా కూడా 'డెలులు'కు మంచి బృందం పనిచేస్తోంది. జై రాజ్ నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. హరికృష్ణ కురపాటి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.




# 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' ట్రైలర్ రిలీజ్

'బేబీ' మూవీ సక్సెస్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా రాబోతున్న కొత్త సినిమా 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్'. ఈ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ కి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 11న ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాపై అంచనాలు పెంచారు.

# మంచిగా ఉందామన్నా బతకనివ్వడం లేదు

సాధారణ డిస్ట్రిబ్యూటర్‌గా కెరీర్ ప్రారంభించి.. నిర్మాతగా మారి ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు భారతీయ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దిల్‌రాజు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 60కి పైగా సినిమాలు చేయడంతో పాటు ఎందరో హీరోలను, హీరోయిన్లను, దర్శకులను, ఇతర టెక్నీషియన్లను వెండితెరకు పరిచయం చేశారు రాజుగారు. దిల్‌రాజు బ్యానర్ నుంచి సినిమా వస్తుందంటే ఖచ్చితంగా దానిలో విశేషం ఉంటుందని ప్రేక్షకులు నమ్ముతారంటే చిత్ర పరిశ్రమపై ఆయన ఎలాంటి ముద్రవేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగు చిత్ర పరిశ్రమను శాసించే వ్యక్తుల్లో ఒకరిగా.. నైజాం కింగ్‌గా అభిమానులను దిల్‌రాజును పిలుచుకుంటారు. ఆయన మాటలు, చేతలు ఖచ్చితంగా ఇండస్ట్రీపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దిల్‌రాజు ఓ ప్రాజెక్ట్ డీల్ చేస్తున్నారంటే ఖచ్చితంగా ఎన్నో లెక్కలు వేసుకుంటారని, ఆయన జడ్జిమెంట్ తప్పదని ఇండస్ట్రీ జనాల నమ్మకం. ఒక సినిమా రష్ చూసి అది ఎన్ని రోజులు ఆడుతుంది? ఎంత వసూలు చేస్తుంది? అనేది లెక్కలతో సహా చెప్పగల మేధావి దిల్‌రాజు. గత కొన్నేళ్ల వరకు ఆయన పట్టిందల్లా బంగారం అన్నట్లుగా సాగింది. స్టార్స్‌తో సినిమాలు తీసినా.. కొత్త వారిని పరిచయం చేసినా భారీ వసూళ్లతో బ్రాండ్ సొంతం చేసుకున్నారు దిల్‌రాజు. అయితే కొద్దికాలంగా రాజుగారి లెక్కలు తప్పుతున్నాయి. సినిమాల నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూషన్ పరంగానూ భారీ నష్టాలు మూటకట్టుకుంటున్నారు. ఇటీవల టాక్సిక్ మూవీ ఆంధ్రా– నైజాం రైట్స్‌ని ఏకంగా 100 కోట్లకు పైగా వెచ్చించి సొంతం చేసుకున్నారు దిల్‌రాజు. యశ్ నటించిన ఈ సినిమా తొలిరోజు నుంచే డివైడ్ టాక్ తెచ్చుకుంది. సినిమాలు, డిస్ట్రిబ్యూషన్ మాత్రమే కాదు.. తన సామ్రాజ్యంగా చెప్పుకునే నైజాంలోకి బడా నిర్మాతలు అడుగుపెట్టడంతో ఆయన కోట బీటలు వారుతోంది. ఎంతమంది వచ్చినా తన మార్క్ చూపిస్తూ, ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుని నిలబడుతున్నారు దిల్‌రాజు. ఈ జనరేషన్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా ఘనత సాధించిన ఆయన.. గత కొంతకాలంగా ఇండస్ట్రీలో తీరుతెన్నులు... పెరిగిన ప్రొడక్షన్ ఖర్చులు తదితర అంశాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ సినిమా ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన దిల్‌రాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. కోర్ట్ మూవీతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న కొత్త కుర్రాడు హర్ష్ రోషన్ నటించిన లేటెస్ట్ మూవీ తెల్ల కాగితం. నక్షత్ర హీరోయిన్‌గా నటిస్తున్నారు. దీపక్, అజయ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తుండగా.. రమేశ్ బండ్రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మాలపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నందు సవరిగాన కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. విజయ్ బుల్గాని సంగీత దర్శకత్వం వహించగా.. కేవీ గుహన్ సినిమాటోగ్రాఫర్‌గా, కార్తీక శ్రీనివాస్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. త్వరలోనే తెల్ల కాగితం మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నల్గొండ పర్యాటక రంగానికి మహర్దశ !

## ఫైవ్ స్టార్ హోటళ్లు, వాటర్ స్పోర్ట్స్

## టెంపుల్ సర్క్యూట్‌పై రాష్ట్ర శాఖతో కలెక్టర్ సమీక్ష

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తెలిపారు.నాలుగు పర్యాటక ప్రాంతాలలో ఫైవ్ స్టార్ హోటళ్ల నిర్మాణానికి భూమిని గుర్తించడం జరిగిందని, ఇందుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు రాష్ట్ర శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ కు తెలియజేశారు. బుధవారం పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, టూరిజం అధికారులతో పర్యాటక అభివృద్ధి, ఫైవ్ స్టార్ హోటళ్ల నిర్మాణం, పర్యాటక ప్రాంతాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, సి ఎస్ ఆర్ నిధుల సమీకరణ,జిల్లాలలో మూడంచల టూరిజం అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక ,తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో టూరిజం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో టూరిజం ప్రాంతాల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో 5 టూరిజం డెస్టినేషన్ పాయింట్లు గుర్తించడం జరిగిందని, నాగార్జునసాగర్ తిరుగు జలాలతో ఏర్పాటైన వైజాగ్ కాలనీ కి సెలవు రోజుల్లో హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున



పర్యాటకులు వస్తున్నారని, ఇక్కడ వాటర్ స్పోర్ట్స్, రాక్ క్లైమ్బింగుకు మంచి అవకాశం ఉందని, అయితే ఇక్కడ పర్యాటకులు బస చేసేందుకు హోటళ్లు, వసతి లేదని, ఇక్కడ హోటల్ నిర్మాణానికి భూమి గుర్తించడం జరిగిందని తెలిపారు. అలాగే నల్గొండ పట్టణం సమీపంలో ఎంతో ప్రసిద్ధి చెందిన ఛాయా సోమేశ్వర దేవాలయం, పచ్చల సోమేశ్వర దేవాలయంతోపాటు , చెరువుగట్టు దేవాలయాలు ఉన్నాయని, ఈ రెండు ప్రాంతాలలో స్థలం ఉందని, పర్యాటక అభివృద్ధికి ఈ రెండు ప్రత్యేకించి టెంపుల్ టూరిజం అభివృద్ధికి ఈ సర్క్యూట్ బాగుంటుందని తెలిపారు. దేవరకొండ కోట లో సౌకర్యాలు మెరుగుపరిస్తే అక్కడ పర్యాటకం ఇంకా అభివృద్ధి చెందుతుందని, ప్రస్తుతం తక్కువ మొత్తంలో పర్యాటకులకు సౌకర్యాలు ఉన్నాయని, కేవలం ఒకే ఒక సెక్యూరిటీ గార్డ్ ఉన్నారని, దేవరకొండ కోట అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 26న ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కన్సల్టెంట్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్, కల్చర్, హెరిటేజ్ డైరెక్టర్లు రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, జిల్లా టూరిజం అధికారి మహమ్మద్ అక్బర్ ఆలీ, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఏడీఈగా నారాయణ శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**అక్షరకలం దేవరకొండ,**

దేవరకొండ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఈ)గా ఎం. నారాయణ శ్రీనివాస్ రెడ్డి బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడలో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)గా విధులు నిర్వహిస్తున్న ఆయన, ఇటీవలే ఏడీఈగా పదోన్నతి పొంది దేవరకొండకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయనకు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన ఏడీఈ




మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి చేస్తానని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాగా, గతంలో ఇక్కడ పనిచేసిన ఏడీఈ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కడంతో గత ఆరు నెలలుగా ఈ స్థానం ఖాళీగా ఉంది. తాజాగా నారాయణ శ్రీనివాస్ రెడ్డి నియామకంతో ఈ పోస్టు భర్తీ అయింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈలు, లైన్‌మెన్లు, సబ్-ఇంజినీర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం



**అక్షరకలం బిబినగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి కోకో, వాలీబాల్ క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను మండల విద్యాధికారి జి. సురేష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు.
?ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. శరీర దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతో దోహదపడతాయని, ప్రతీ ఒక్కరూ గెలుపోటములను సమానంగా తీసుకుంటూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు (బెస్ట్ ఆఫ్ లక్) తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, వార్డు సభ్యులు దొనకొండ శ్రీరాములు, పాఠశాల హెచ్‌ఎం బాలారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాధికారులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంచరకుంట్ల కాలనీలో నూతన వినాయక మండపం ఘన ప్రారంభం

**అక్షర కలం, చౌటుప్పల్**

చౌటుప్పల్ మున్సిపల్ కంచరకుంట్ల కాలనీ యందు నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్,చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ వినాయక మండపం కోసం 15 లక్షల విలువైన స్థలాన్ని విరాళంగా ఇచ్చి,మండప నిర్మాణం జరిపించిన కంచరకుంట్ల సత్తి రెడ్డి, జానకమ్మ ను అభినందించారు.ఈ భూదానం ద్వారా



వారికి వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.కాలనీల్లో మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ పైన ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని చెప్పారు.కాలనీ వాసులు చెత్తను చెత్త వాహనాలలోనే వేయాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.స్థానిక కౌన్సిలర్ పాక చిరంజీవి భూదాత కంచరకుంట్ల కుటుంబానికి మంచి జరగాలని కోరారు.కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.ప్రోగ్రామ్ పై అవగాహన కల్పించారు.ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి కాలనీలో మొక్కలు నాటారు.కంచరకుంట్ల సత్తి రెడ్డి,లనీ అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ కి కావలసిన 400 గజాల సొంత స్థలాన్ని విరాళంగా ఇస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బత్తుల విప్లవ్,చింతల ఉమా మహేశ్వరి,జానీబాబు,తాడురి పరమేష్,తదితరులు,పాల్గొన్నారు.

# పర్యావరణహిత మట్టి గణనాథులనే పూజిద్దాం -- నల్గొండ జిల్లా కలెక్టర్ పిలుపు

**అక్షరకలం నల్గొండ**

వినాయక చవితి పండుగ సందర్భంగా జలవనరులను కాలుష్యం నుండి రక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన విగ్రహాలకు స్వస్తి చెప్పి, పర్యావరణహితమైన మట్టి విగ్రహాలనే పూజించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో పర్యావరణ అవగాహన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ ) సౌజన్యంతో సమకూర్చిన 2,000 మట్టి



విగ్రహాలను ప్రజలకు సక్రమంగా పంపిణీ చేయాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్, సహాయ పర్యావరణ ఇంజనీర్ (నోడల్ అధికారి)లను కలెక్టర్ ఆదేశించారు. ?ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, కలెక్టరేట్ పరిపాలనా అధికారి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ వేదికగా ఆత్మాభిమాన గర్జన

## --దళిత నేతలపై వివక్షా రాజకీయాలా?

## --స్పీకర్ వ్యాఖ్యల వివాదం, ఖర్గే వేదిక శుద్ధిపై తీవ్ర ఆగ్రహం

## --మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నాస్త్రాలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఆధునిక సమాజంలోనూ ప్రజాస్వామ్య బద్ధమైన పదవుల్లో ఉన్న దళిత నేతలపై వివక్ష, అవమానకర వ్యాఖ్యలు కొనసాగడం అత్యంత విచారకరమని, ఇది సభ్య సమాజం తలదించుకునే చర్య అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీ వేదికగా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో స్పీకర్ (గడ్డం ప్రసాద్ కుమార్) పై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన స్పీకర్ పదవిలో ఉన్న ఒక దళిత నేతను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికే మచ్చని పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా దళిత సోదరులు ఆందోళన చేపడితే, దానికి ప్రతిగా శుద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఏ రకమైన మానసికత్వమని ఆయన అసెంబ్లీలో ప్రతిపక్షాలను నేరుగా నిలదీశారు.

**ఢిల్లీ పరిణామాలపై ఆగ్రహం...**

కేవలం ప్రాంతీయ రాజకీయాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ ఇదే తీరు పునరావృతం కావడంపై మంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికను మరుసటి రోజు బీజేపీ నాయకులు శుభ్రం చేయడాన్ని ఆయన ప్రస్తావించారు. ?"ఖర్గే కూర్చున్న వేదికను మరుసటి రోజు శుద్ధి చేసే స్థాయికి దిగజారడం ఏ రకమైన రాజకీయ సంస్కృతి? దళితుల పట్ల ఈ తరహా వివక్ష, అవమానాలు ఎందుకు కొనసాగుతున్నాయి? మనం ఏ యుగంలో ఉన్నాం?" అని కోమటిరెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సమాజం ఆలోచించాల్సిన సమయం..**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో ప్రతి ఒక్కరికీ కల్పించిన గౌరవాన్ని, సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలతో పాటు పౌర సమాజంపై కూడా ఉందన్నారు. రాజకీయ స్వార్థం కోసం దళిత నేతలను,



రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారిని కించపరచడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని హెచ్చరించారు. పదవులు, పార్టీలకంటే రాజ్యాంగబద్ధమైన సమానత్వమే ప్రధానమని, ఇలాంటి వివక్షాపూరిత ధోరణులను అందరూ ఏకగ్రీవంగా ఖండించాలని పిలుపునిచ్చారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**-- సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి**

**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా రాబోయే గణేష్ ఉత్సవాలను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి పిలుపునిచ్చారు. దేవరకొండలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ




సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి, ఉత్సవాల నిర్వహణ మరియు ముందస్తు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఎస్పీ శ్రీనివాస్, సీఐ వెంకటరెడ్డి, బిసన్నలతో పాటు విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని, మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఊరేగింపులు, నిమజ్జనం సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డిఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఊరేగింపు మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను తక్షణమే సరిచేయాలని, ఉత్సవాల రోజుల్లో నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాలైన చెరువుల వద్ద తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలందరూ సోదర భావంతో మెలిగి ఉత్సవాలను విజయవంతం చేయాలని పీస్ కమిటీ సభ్యులు కోరారు.

# కాళోజీ సాహిత్యం అందరికీ ఆచరణీయం -- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**అక్షరకలం నల్గొండ**

ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు సాహిత్యం ఆచరణీయమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1914 సెప్టెంబర్ 9న కర్ణాటకలో జన్మించిన కాళోజీ నారాయణరావు వరంగల్ లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారని, చిన్నప్పటినుండి సాహిత్యం పై పట్టు సాధించారని, విభిన్న భాషలలో ప్రావీణ్యులైన కాళోజి నారాయణరావు 1941 లో తన మొదటి కవితను ప్రచురించడం జరిగిందని, అప్పటినుండి తన తుది శ్వాస విడిచే వరకు సాహిత్యంలో ప్రత్యేకించి తెలంగాణ



సాహిత్యంలో వారి ముద్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. సమాజాన్ని ఉద్దేశించి వారు రాసిన కవితలు, తెలంగాణ ఉద్యమంలో వారు ప్రశ్నించిన కవితలు, రాష్ట్రాన్ని సాధించడానికి చాలా దోహదపడ్డాయని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం వారిని గౌరవిస్తూ వారి గుర్తుగా హెల్త్ యూనివర్సిటీకి కాళోజి హెల్త్ యూనివర్సిటీగా నామకరణం చేసిందని తెలిపారు. మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహా వృక్షమంత అర్థం" కాళోజీ కవితల సొంతమని , అలాంటి సాహిత్యంతో వారి భావజాలం ద్వారా తెలంగాణ సాహిత్యాన్ని తెలంగాణ ప్రజల అందజేశారని అన్నారు .కాళోజి నారాయణరావు సాహిత్యం ఆచరణీయమని వారి ఆశయాలతో అందరూ సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. కాళోజి నారాయణరావు, దాశరథి, సుమతి, వేమన వంటి వారి కవితలు మన జీవన గమనాన్ని శాసిస్తాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్,కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.

# విద్యార్థుల్లో క్రీడా ఉత్సాహానికి చేయూత

**చిట్యాల : సెప్టెంబర్ 9 ( అక్షర కలం )**

నల్గొండ జిల్లా చిట్యాల పురపాలక పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కోణం శ్రీనివాస్--అనురాధల మనుమడు స్కందామహాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 9వ తరగతికి చెందిన 50 మంది విద్యార్థులకు రూ.30 వేల విలువైన క్రీడా దుస్తులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిని క్రీడల వైపు మరింతగా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఫోర్బ్స్ విజేత, ఏఐ రోబోటిక్స్ నిపుణుడిగా గుర్తింపు పొందిన తెలంగాణ ముద్దుబిడ్డ సాందీప్ కోణం స్థాపించిన కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించడం ద్వారా వారిలో క్రీడల పట్ల మరింత ఆసక్తి, ఉత్సాహం పెరుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. స్కందామహాన్ జన్మదినోత్సవం సందర్భంగా



ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి విద్యార్థుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు స్కందామహాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.సుశీలతో పాటు ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, ఎ.పద్మజ, కోణం శ్రీనివాస్, జి.ఇందిర, ఎ.కవిత, ఎన్.సైదులు, సిహెచ్.ప్రసన్న, జి.శైలజ, జె.మంజుల, ఎండి.సాదిక్, ఎం.జానకి, ఎం.సౌమ్య, ఎన్.సరళ, ఎస్.ప్రవీణ, డి.కుసుమ, జి.శ్రీనివాస్, ఎం.తిరుమల, బి.నవీన్, ఎం.హైమావతి, ఎం.చంద్రమహర్షి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ధాటికి తాగునీటి ఎద్దడి రావద్దు

**--జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**--విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరిక**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**




ఎల్‌నినో ప్రభావం కారణంగా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం నుండి ఎంపీడీవోలు, ఎంపీఓలతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వాటర్ వర్క్స్‌ను నిరంతరం పరిశీలిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై, గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చేయూత పింఛన్లకు సంబంధించి వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.అర్హులకు పింఛన్లు అందుతున్నాయో లేదో అన్న విషయాన్ని గ్రామాల్లో విచారించి వివరాలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వి.బి.జి. రాంజీ కింద చేపడుతున్న పనుల్లో ప్రతిరోజూ కూలీల సంఖ్యపై నివేదిక సమర్పించాలని, ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ పనులు తగ్గే అవకాశం ఉన్నందున రైతు కుటుంబాలకు ఉపాధి కల్పించేలా విబిజి రాంజీ పనులను విస్తృతంగా చేపట్టాలని,ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ క్షేత్రస్థాయికి వెళ్లి కూలీలను సమీకరించాలని, కూలీల సంఖ్య తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎంపీడీవోలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ఎల్ నినో కారణంగా ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, గ్రామాల్లోని బోర్లు, నీటి సరఫరా వ్యవస్థలను గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులు స్వయంగా పరిశీలించాలని, పనిచేయని బోర్లు, నీటి సరఫరాలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల ఫోటో క్యాప్చర్ కానివి వెంటనే ఫోటో క్యాప్చర్ చేయాలని, పెండింగ్లో ఉన్న ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. త్వరలో జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న మూత్రశాలలు, ఇతర భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే శాంక్షన్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డిపిఓ తరుణ్ చక్రవర్తి, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు హాజరయ్యారు.

# అర్హులకే 'చేయూత'

**పింఛన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి వెరిఫికేషన్ షురూ !**

**నల్గొండ జిల్లాలో 29,882 దరఖాస్తులు.. రంగంలోకి ప్రత్యేక అధికారులు ( డివివో**

**సెప్టెంబరు 15 వరకు దరఖాస్తు గడువు పెంపు.. 25 కల్లా పరిశీలన పూర్తికి మంత్రి సీతక్క ఆదేశం**

**-సర్టిఫికెట్లు లేకున్నా అప్లై చేసే వెసులుబాటు.. ఇంటికొచ్చినప్పుడు చూపుతే సరి**

**ప్రతీ అధికారికి 200 దరఖాస్తుల బాధ్యత.. మొబైల్ యాప్‌లోనే క్షేత్రస్థాయి వివరాల నమోదు**

**అధికారులకు సహకరించాలని డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి విజ్ఞప్తి**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



రాష్ట్రంలో కొత్త సామాజిక భద్రత (చేయూత) పింఛన్ల మంజూరు దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. ప్రభుత్వం నూతనంగా 2.50 లక్షల పింఛన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఊహించిన దానికంటే భారీ స్థాయిలో దరఖాస్తులు వరదెత్తాయి. దీంతో అసలైన అర్హులను గుర్తించేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన (ఫీల్డ్ వెరిఫికేషన్) ప్రక్రియను యుద్ధప్రాతిపదికన ప్రారంభించింది.

-నల్లగొండ జిల్లాలో దరఖాస్తుల వరద..

జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 29,882 దరఖాస్తులు వచ్చాయి. కేటగిరీల వారీగా చూస్తే?వితంతువులు: 14,258, దివ్యాంగులు: 8,188,
?గీత కార్మికులు (తడి టాపర్లు): 3,936, ఒంటరి మహిళలు: 2,366, చేనేత కార్మికులు: 1,074,

సర్టిఫికెట్లు లేకున్నా ఓకే.. ఆపై తప్పనిసరి..

ఆదాయం, సంబంధిత ఐడి కార్డులు, లేదా ఇతర ధ్రువీకరణ పత్రాలు ఆలస్యమైతే, ప్రస్తుతం వాటితో సంబంధం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. అయితే, అధికారులు ఇంటికి వచ్చి పరిశీలించే సమయానికి మాత్రం సంబంధిత పత్రాలను ఖచ్చితంగా చూపించాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబరు 15 వరకు పొడిగించగా, సమాంతరంగా వెరిఫికేషన్ కూడా జరుగుతోంది. సెప్టెంబరు 25 నాటికి పరిశీలన ప్రక్రియ అంతా పూర్తి చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఇంటింటికీ 'డీవీవో'లు...

గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు/వార్డు అధికారులు 'డిసిగ్నేటెడ్ వెరిఫికేషన్ ఆఫీసర్లు ( డీఈవో )'గా వ్యవహరిస్తున్నారు. ఒక్కో అధికారికి సుమారు 200 దరఖాస్తుల పరిశీలన బాధ్యత అప్పగించే అవకాశం ఉంది. బుధవారం వీరికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయి. అధికారులు నేరుగా ఇంటికే వచ్చి మొబైల్ యాప్ ద్వారా ఆర్థిక, సామాజిక వివరాలు సేకరిస్తారు.మొబైల్ యాప్'లో ఫొటోలతో సహా అప్‌లోడ్ చేస్తారు.

-వీరికి పింఛన్ రాదు...

నాలుగు చక్రాల వాహనం ఉన్నవారు.
ప్రభుత్వ పరిమితికి మించి భూమి ఉన్నవారు.
నిర్ణీత పరిమితిని మించిన వార్షిక ఆదాయం కలిగినవారు.

--?అధికారులకు సహకరించండి...

(డీఆర్‌డీఓ వై. శేఖర్ రెడ్డి)

దరఖాస్తుదారులు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ కోసం వచ్చే అధికారులకు పూర్తిగా సహకరించాలి. పరిశీలన సమయంలో అడిగిన ధ్రువీకరణ పత్రాలను నేరుగా చూపిస్తే ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుంది.

# ధాన్యం 'కొనుగోలు'కు డేట్ ఫిక్స్

**--అక్టోబర్ 1 నుంచే కొనుగోళ్ళు**

**-- కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాలు**

**--2026-27 ఖరీఫ్ ధాన్యం సేకరణపై సమీక్ష**

**-- ప్రతీ కేంద్రంలో మొదటి రోజే 10 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రణాళిక**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. 2026 -27 ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ పై బుధవారం ఆయన తన ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఇబ్బంది పెట్టే పరిస్థితులు రాకుండా, నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఇందుకుగాను అన్ని శాఖలు వారి వారి శాఖల ద్వారా చేసే ఏర్పాట్లన్నీ ముందే చేసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 1 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినందున, జిల్లాలో సెప్టెంబర్ 25 నాటికి నిర్దేశించిన 356 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలన్ని కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి మొదటి రోజు నుండే కనీసం 10000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా సంసిద్ధం కావాలని, ఇందుకు అవసరమైన లారీలు, హమాలీలు ,తూకం కొలిచే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్ని సిద్ధం చేసుకోవాలని, ఎక్కడ హమాలీల కొరత రాకుండా చూడాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు అవసరమైన గోదాములను గుర్తించి సిద్ధం చేయాలని, లారీలను సంసిద్ధం చేయాలని లారీల జాబితాను ముందే సమర్పించాలని చెప్పారు. గత సీజన్ కు ఈ సీజన్ కు ఉన్న మార్పులను కలెక్టర్ తెలియజేస్తూ ఈ సంవత్సరం దాన్యం తీసుకువెళ్లే లారీలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ప్రతి గన్ని బ్యాగును లెక్కించడం జరుగుతుందని ,సెంటర్ వారిగా ఓపీఎంఎస్ చూసుకోవాలని, కొన్నిచోట్ల దొడ్డు బియ్యం కూడా పండించినందున దొడ్డు బియ్యం కూడా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ప్రత్యేకించి నకిరేకల్, నల్గొండ తదితర ప్రాంతాలలో గోడౌన్లు గుర్తించాలని, సెంటర్ ఇన్చార్జీలు చురుకుగా పనిచేయాలని ఆదేశించారు . ధాన్యం కొనుగోలు పై శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం గ్రేడ్ -ఏ దాన్యానికి 2461 రూపాయలు, కామన్ వెరైటీకి 2441 రూపాయలను మద్దతు ధర ప్రకటించిందని, అలాగే సన్నధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. అయితే జిల్లాలో కేవలం సన్న ధాన్యాన్ని మాత్రమే వేయాలని, దొడ్డు ధాన్యం వద్దని రైతులకు ముందు నుండి విజ్ఞప్తి చేయడం జరిగిందని, అయినప్పటికీ కొన్ని చోట్ల దొడ్డు ధాన్యం వేసినట్లు సమాచారం ఉందని, ఇందుకు సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో వివరణ తీసుకోవాలని, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు. అలాగే దొడ్డు ధాన్యం విత్తనాలు అమ్మిన ట్రేడర్ ల పై కూడా చర్య తీసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా గోడౌన్లలో మరమ్మతులు అవసరమైతే ముందే గుర్తించి చేపట్టాలని ,తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు సిద్ధం చేసుకోవాలని, ధాన్యం సేకరణలో చిన్న తప్పు జరగడానికి వీలు లేదని, తూకం కొలిచే యంత్రాల సామర్థ్యాన్ని ముందే తనిఖీ చేయాలని, హైవేలపై ఉండే వే బ్రిడ్జిలను కూడా తనిఖీ చేయాలని , 48 గంటల్లో గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ పూర్తి చేయాలని, మండల, గ్రామ పరిధిలో నడవని సినిమా థియేటర్లు ,షెడ్లు ,ప్రైవేటు గోదాముల వివరాలను సేకరించాలని, ఇందుకుగాను తక్షణమే డిపిఓ, మున్సిపల్ కమిషనర్లతో లేఖ రాయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ 2026- 27 ఖరీఫ్ ధాన్యం సేకరణ కు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతినాయక్, డిఎస్ ఓ వెంకటేశ్వర్లు, డిసిఓ మైకేల్ బోస్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారులు, మార్క్ఫెడ్ అధికారులు, ఎఫ్ సి ఐ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## వారోత్సవాల పోరుబాటను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు --మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**అక్షరకలం దేవరకొండ**



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వారం రోజుల పోరుబాట" కార్యక్రమాలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల దగా పాలనపై, ఎన్నికల హామీల వైఫల్యాంపై చేపట్టిన ఈ పోరుబాటకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. తమ వ్యక్తిగత పనులను పక్కనపెట్టి పార్టీ పిలుపునకు స్పందించి శ్రమించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ

**--ఆరుగురు లబ్ధిదారులకు రూ.1.69 లక్షల చెక్కుల పంపిణీ**



**అక్షరకలం,చండూరు :**

కష్టకాలంలో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.1,69,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను చైర్మన్, కౌన్సిలర్లు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని, అత్యవసర వైద్య చికిత్సలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రయోజనం చేకూరుతోందన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.లబ్ధిదారుల్లో చిలుకూరు శ్రీనివాసులు రూ.39 వేలు, భూతరాజు లక్ష్మమ్మ రూ.16 వేలు, చొప్పరి నరసింహ రూ.40 వేలు, గొర్లకొండ పవన్ కుమార్ రూ.26 వేలు, ఖమ్మంపాటి శివమణి రూ.22,500, బొమ్మకట్టి లక్ష్మి రూ.26 వేలు పొందారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, బుషిపాక వాసు, పున్న ధర్మేందర్, కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్, యూత్ అధ్యక్షులు కన్నెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోలీస్ ప్రజా భరోసా కల్పించిన; ఎస్సై క్రాంతి కుమార్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 9:( అక్షర కలం)**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుంగతుర్తి పట్టణంలోని విద్యాభారతి హైస్కూల్‌లో బుధవారం తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో 'పోలీస్ ప్రజా భరోసా' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మహిళా భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి పనులకు మాత్రమే వినియోగించాలని, నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని వివరించారు.విద్యార్థినుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి సమస్యలు ఎదురైతే భయపడకుండా 'పోలీస్ అక్క' చొరవను వినియోగించుకుని పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డయల్ 112 ఉచిత సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ గేమ్‌లకు బానిస కాకూడదని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఓటీపీలు, వ్యక్తిగత ఫొటోలు, ఇతర వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటి కారణంగా తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాభారతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తుంగతుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# ఆశా వర్కర్ల అరెస్టులకు వ్యతిరేకంగా రాస్తా రోకో.....



**కొల్చారం, సెప్టెంబర్09(అక్షర కలం)**

ఆశా వర్కర్ల సమస్యల పై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని, ఫిక్స్ వేతనం రూ,18,000/ చేయాలని కోరుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సెప్టెంబర్ 8 వ తేదీన ఇందిరా పార్క్ దగ్గర ధర్నా నిర్వహించడానికి శాంతి యుతంగా ర్యాలీగా వెళ్తున్న ఆశా వర్కర్ల పై రాష్ట్ర ప్రభుత్వం లాఠీ ఛార్జీ చేయడం,అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని సీఐటీయు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాలని, ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశా వర్కర్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఇందిరా పార్క్ దగ్గర ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడానికి కూడా అనుమతించకుండా ప్రభుత్వం మహిళలు అని కూడా చూడకుండా పిడి గుద్దులు గుద్దుతూ,రక్తాలు వచ్చేలా లాఠీ ఛార్జ్ చేయడాన్ని ఆమె ఖండించారు. బుధవారం కొల్చారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడం లో విఫలమైందన్నారు.ఆశా వర్కర్లు గ్రామాలలో ఎన్నో ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు.ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికి ఇప్పటివరకు ఫిక్స్ వేతనం లేదన్నారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను గడుపుతున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని,లేకపోతే దీర్ఘ కాలిక సమ్మెకు వెళ్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ లు రాములమ్మ, సబిత,నాగమణి,సంశీల పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచుల ముందస్తు అరెస్ట్.....

**- కొల్చారంలో 10 మంది సర్పంచులు అదుపులోకి.. సొంత పూచీకత్తుపై విడుదల...**




**కొల్చారం, సెప్టెంబర్ 09(అక్షర కలం)**

కొల్చారం మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు సమాచారం. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల ఆంజనేయులుతో పాటు మరో ఎనిమిది మంది సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 10 మంది సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడంతో మండలంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఏదైనా ఆందోళన లేదా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందన్న నేపథ్యంలోనే పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టినట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న సర్పంచులను అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు తెలిసింది. ఈ పరిణామంతో కొల్చారం మండలంలో బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ మొదలైంది.తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ముందస్తుగా అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ నాయకులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, ముందస్తు అరెస్టులకు సంబంధించి పోలీసుల నుంచి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# కాళోజి సేవలు చిరస్మరణీయం.. - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్...

**మెదక్, సెప్టెంబర్09(అక్షర కలం)**

తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని జిల్లా అధనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి డిఆర్వో అంబదాస్ రాజేశ్వర్ , బీసీ సంక్షేమ అధికారి ఉపేందర్ ఎస్సీ సంక్షేమ అధికారి సింధు కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్లు తో కలిసి అదనపు కలెక్టర్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని, ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి.

**-- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్.**



అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 : రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేసి, నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలో రీజినల్ రింగ్ రోడ్ భూ సేకరణ నేషనల్ హైవే, రెవెన్యూ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసి రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్తంగా మాట్లాడుతూకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు రీజనల్ రింగ్ రోడ్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ పెద్ద ప్రాజెక్టును మన జిల్లాలో రాయపోల్, వర్గల్, మర్కుక్, గజ్వేల్, జగదేవ్ పూర్ మండలాల ద్వారా వెళ్తుందని భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఆర్బిటరెషన్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని, భూ సేకరణలో ఎలాంటి అవరోధాలు ఎదురైన పరిష్కరించుకోవాలని, రీజినల్ రింగ్ రోడ్డు వల్ల కలిగే అభివృద్ధిని ప్రాంత ప్రజలకు తెలపాలని, ఈ మొత్తం ప్రక్రియలను ఆర్డీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్లు ఇతర సిబ్బంది భూ సేకరణ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖభూ సేకరణ పూర్తయిన ప్రాంతంలో డ్రోన్ సర్వే నిర్వహించి రైతులు ఎలాంటి క్రాప్ వేయకుండా భూమిని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులను, భూ సేకరణ పూర్తి చేసిన నేషనల్ హైవే అధికారులకు నియమావళి ప్రకారం వారికి అప్పగించాలని ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం అప్పగించిన భూమి బాధ్యత పూర్తిగా నేషనల్ హైవే అథారిటీ వారిదేనని ఎల్లపుడు మానిటర్ చెయ్యాలని సూచించారు.రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, నేషనల్ హైవే అధికారులు, ఆయా మండల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ వినాయక మండపంలో వాస్తు పూజ





**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వినాయక మండపం వద్ద వాస్తు పూజ నిర్వహించారు. అందోలు-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీ సాయి బాలాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వినాయక నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా బుధవారం ప్రముఖ బిల్డర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురోత్తం రెడ్డి-కృష్ణవేణి, ప్రముఖ వ్యాపారవేత్త సార శివకుమార్-పద్మ దంపతుల ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద వాస్తు పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కాలనీ పెద్దలతో పాటు యువత మహిళలు పాల్గొని, నిర్వహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం యూత్ సభ్యులు వినాయక నవరాత్రోత్సవాలకు సహాయ సహకారాలు అందిస్తున్న పెద్దలకు శాలువాలతో సత్కరించారు.

# రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. రైతుల పక్షాన ఎల్లవేళలా అండగా ఉంటా: వంగ రాజేశ్వర్ రెడ్డి





**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 09:**

రైతు కష్టాల్లో ఉన్నప్పుడు రాజకీయాలకు అతీతంగా రైతు పక్షాన నిలబడటమే తన బాధ్యతని వంగ రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ రైతు ర్యాలీలో పాల్గొని రైతుల సమస్యలకు తన పూర్తి మద్దతు ప్రకటించారు.వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులకు సరైన సమయానికి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ ఎస్ఈ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట చుట్టుపక్కల కాల్వలు ఉన్నప్పటికీ చెరువుల్లోకి సాగునీరు చేరకపోవడం దురదృష్టకరమని, వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు.రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగిస్తూ చెరువులు, కుంటలను నీటితో నింపేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే రైతులకు అవసరమైన సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అందించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే విర్నాపల్లి శంకర్ దిష్టిబొమ్మల దగ్ధం

## రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి .. బీఆర్ఎస్ నాయకులు

**అక్షర కలం సిద్దిపేటసెప్టెంబర్09:**

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎమ్మెల్యే విర్నాపల్లి శంకర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ చిన్నకోడూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు.మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే విర్నాపల్లి శంకర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో, రాష్ట్ర అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగతంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి తగదని అన్నారు. రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు, విధానపరమైన విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తుందని విమర్శించారు.

**'అధికారాన్ని అడ్డుపెట్టుకుని అణచివేతకు పాల్పడొద్దు'**

ప్రతిపక్ష నాయకులపై అధికారాన్ని ఉపయోగించి దాడులు, అణచివేత చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో ఎమ్మెల్యే విర్నాపల్లి శంకర్ యాక్షన్ అన్నట్టుగా పరిస్థితులు మారుతున్నాయని వారు విమర్శించారు. ప్రతిపక్ష గొంతుకను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తెలంగాణలో రాజకీయ కక్ష సాధింపు ధోరణులు కొనసాగితే ప్రజల్లో ప్రభుత్వంపై మరింత వ్యతిరేకత పెరుగుతుందని హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులు తమ రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసే సమయంలో సంయమనం పాటించాలని సూచించారు. వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి.కేసీఆర్‌పై చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే విర్నాపల్లి శంకర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై స్పందించి ఇలాంటి వ్యాఖ్యలను ఖండించడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలు విధానాలు, ప్రజా సమస్యల చుట్టూనే ఉండాలని, వ్యక్తిగత విమర్శలు, అవమానకర వ్యాఖ్యలకు తావు ఇవ్వకూడదని వారు పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షానికి కూడా సమానమైన గౌరవం, మాట్లాడే హక్కు ఉండాలని అన్నారు.ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి.తెలంగాణలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని భారత రాష్ట్రపతి బర్తరఫ్ చేసి గవర్నర్ పాలన విధించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, ఎమిరెడ్డి భూమిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కీసరి పాపయ్య, ఇట్టబోయిన శ్రీనివాస్, మేడికాయల వెంకటేశం, కాల్వ ఎల్లం, రేగుల దేవయ్య, నముండ్ల హరీష్, ఏలేటి రాజారెడ్డి, నెమలి సుభాష్, తడుకమడ్ల శ్రీకాంత్, కన్నా రెడ్డి, పుచ్చకాయలు సురేందర్, బట్టు లింగం, ధర్మాజీపేట తిరుపతి రెడ్డి, నిమ్మ రవీందర్ రెడ్డి, శ్రావణ్, రాజశేఖర్ రెడ్డి, మొండయ్య, టేకు తిరుపతి, ఆంజనేయులు, కుమార్, రఘువర్మ, రాంబాబు, ప్రేమ్ చంద్, సతీష్ , తదితరులతో పాటు చిన్నకోడూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

# 22వ వార్డులో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

## ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**



ఇల్లందు పట్టణంలోని 22వ వార్డులో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి, వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ కౌన్సిలర్ కొర్లపాటి కిరణ్ మాట్లాడుతూ, నేడు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, భగభగ మండుతున్న ఎండల నుండి మనల్ని కాపాడేది చెట్లే అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలు నాటి వాటిని బిడ్డలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. వనాలు ఉంటేనే వర్షాలు కురుస్తాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. చెట్లు కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహించి, మనకు ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ ను అందిస్తాయని, అందుకే మొక్కలు నాటడం అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని, పచ్చని చెట్లు పెరగడం వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, దీంతో అన్నదాత వ్యవసాయం చేసి మనకు వ్యవసాయం చేసి వడ్లు పండిస్తారని తెలిపారు. లేని పక్షంలో బియ్యం కరువై దుర్భిక్షం ఏర్పడుతుందన్నారు. మన వార్డును పచ్చదనంతో నింపేందుకు మున్సిపాలిటీ తరపున అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వార్డులోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి చిన్ని, ఆర్.పి. మమత, టి.ఎం.సి. నాగయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్, శానిటేషన్ కార్మికులు రేసు సాయి, రాపర్తి భాగ్యమ్మ తో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐదుగ్రామపంచాయతీల నుతెలంగాణలో తిరిగి విలీనం చేయాలి. పొదెం వీరయ్య

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం పట్టణం మరియు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే, రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్లో విలీనమైనయటపాక,కన్నాయిగూడెం,పిచ్చికలపాడు,పురుషోత్తపట్నం, గుండాల ఐదుగ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలని తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య కేంద్ర మంత్రి వర్యులను కోరారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భద్రాచలం ఐటీసీ గెస్ట్హౌస్కు విచ్చేసిన సందర్భంగా, బుధవారం ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ, రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రప్రదేశ్లో విలీనం చేయడం వల్ల భద్రాచలం పట్టణం



భౌగోళికంగా, పరిపాలనా పరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. భద్రాచలం పట్టణానికిఅనుబంధంగా ఉన్న గ్రామాలు మరో రాష్ట్రంలో ఉండటంతో ప్రజలు నిత్యావసర పరిపాలనా సేవల కోసం కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ఐదు గ్రామపంచాయతీల విలీనం కారణంగా చెత్త డంపింగ్కు సరైన స్థలం లేక గోదావరి నదిలో వ్యర్థాలు పడవేయాల్సిన పరిస్థితి, విద్యా సంస్థల ఏర్పాటులో ఇబ్బందులు, భద్రాచలంలో శ్మశాన వాటిక బరియల్ గ్రౌండ్కు స్థలం కొరత, పర్ణశాల వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలకు రాకపోకల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి సంబంధించిన సుమారు 900 ఎకరాల భూమి ఐదు గ్రామపంచాయతీల విలీనం కారణంగా ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో దేవస్థానం భూములను సమర్ధవంతంగావినియోగించుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కష్టతరంగా మారిందని ఆయన తెలిపారు. దేవస్థాన భూములపై ఆక్రమణలు జరుగుతున్నా, పరిపాలనా పరిధి మరో రాష్ట్రంలో ఉండటంతో వాటిని అరికట్టడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్ర మంత్రికి వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భద్రాచలం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని, ఆంధ్రప్రదేశ్లో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం రెవెన్యూ డివిజన్లో విలీనం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పొదెం వీరయ్య కేంద్ర మంత్రిని కోరారు. కేంద్ర హోంశాఖ ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, భద్రాచలం ప్రజల దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఆశిస్తున్నట్లు పొదెం వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో వీరయ్య తో భద్రాచలం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి సాంబశివరావు, కొలపూడి వరుణ్, కాపుల శ్రీను,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన 12వ ఆవిర్భవ దినోత్సవం

**అక్షర కలం,/ మహబూబాబాద్ ప్రతినిధి:**

గుండ్ల బోడు తండాలో ఘనంగా సేవాలాల్ సేన 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జెండా ఆవిష్కరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాలాల్ వెంకన్న నాయక్, కొబ్బరి కాయ కొట్టి జెండా నూతన గద్దెను ప్రారంభించిన జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్ నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు నూతన జెండా ఆవిష్కరణ గద్దె ప్రారంభించి నేడు ఘనంగా 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. వెంకన్న నాయక్ గారు మాట్లాడుతూ... సేవాలాల్ సేన తండా పంచాయతీలు, పోడు భూములకు పట్టాలు, తీజ్ పండుగ ,సీతల పండుగ బంజారా సాంప్రదాయాలు కాపాడుతూ,గిరిజన




హక్కులకై,రిజర్వేషన్,సేవాలాల్ మహారాజ్ జయంతి,ఏజెన్సీ సమస్యలపై,ఉద్యోగ సమస్యలపై పోరాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని,త్వరలో రాష్ట్ర కమిటీ అన్ని జిల్లాల పర్యటనలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాలోతు సురేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి జరుపల బాలు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్, అతిథులు మాజీ ఎంపీపీ గూగులోత్ రవి నాయక్,మహిళా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వాతి బాయి, కళాకారుల సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాను దేవేందర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోతు వినోద్ నాయక్, జిల్లా కార్యదర్శి భానోత్ నరేందర్ నాయక్, జిల్లా స్పెషల్ మీడియా ఇన్చార్జి బోడ సుమన్ నాయక్, మండల అధ్యక్షులు డాక్టర్ బోడ రమేష్ నాయక్, టౌన్ ఉపాధ్యక్షులు బోడ దిలీప్ నాయక్ ,ధారావత్ బన్సీలాల్ నాయక్,ధరవత్ రవి కుమార్ నాయక్, రాందాసు నాయక్, వెంకన్న నాయక్ ,శ్రీను నాయక్ ,అనిల్ నాయక్ ,లాలు నాయక్,చంద్రు నాయక్,రమేష్ నాయక్,మంగీలాల్ నాయక్, లక్ష్మీ బాయి, పరోసి బాయి,రంగి బాయి, సరిత బాయి, అమల బాయి,పద్మ బాయి,మల్సూర్ నాయక్,తండా నాయకులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు స్వర్గీయ దేవేంద్రనాథ్ కు ఘనంగా నివాళులర్పించారు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ప్రముఖ వ్యాపారవేత్త పొదిల రవికుమార్ తండ్రి దేవేంద్రనాథ్ ఆగస్ట్ 29వతేదీన మృతి చెందగా,ఆయన దశదిన కర్మకాండ బుధవారం జరిగింది.వారి స్వగ్రామం ముదిగొండ మండలం ఖానాపురంలో జరిగిన ఈ కార్యానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,ఆవుల రామారావు, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్ తదితరులు హాజరై స్వర్గీయ దేవేంద్రనాథ్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు, రవికుమార్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే,ఈ కార్యానికి తాళ్లూరి హనుమంతరావు, రిటైర్డ్ డీఎస్పీ నర్సయ్య,తోట రామారావు,ఆకుతోట రాజశేఖర్, పసుపులేటి వెంకట్,మరిశెట్టి వెంకటేశ్వర రావు,రంగిశెట్టి కోటేశ్వరరావు,ముత్యం కొండల్ రావు,జి.వి.ఎల్.నర్సింహారావు,ముత్యం ఉప్పల్ రావు,మొండితోక జయాకర్,ఎర్రా శ్రీను,వెన్నా పాండు,డి.శ్రీనివాస్,రాపర్తి రాజా,రమణ,ఆకుల సురేష్,బోయిన కార్తీక్ తదితరులు స్వర్గీయ దేవేంద్రనాథ్ చిత్రపటానికి పూలజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

# మంచినీరు లేక అల్లాడుతున్న జనం... పట్టించుకోని మునిసిపల్ కమిషనర్...

## దుర్గ్యాల సుధాకర్. సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి..

**అక్షర కలం/పినపాక.**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గ్రామాల ప్రజలకు మంచినీరు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గట్టిగా గాలివీచిన, రెండు రోజులు వర్షాలు కురిసిన మిషన్ భగీరథ పైపులైను పగిలాయని, మంచినీటి ట్యాంకులలో మట్టి కూరుకుపోయిందని సాకులు చెబుతూ ఐదు ఆరు రోజులు వరకు మంచినీళ్లు రావని మున్సిపల్ అధికారులు డంకా వేసి చెప్తున్నారు కానీ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని మణుగూరు పట్టణ సిపిఐ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మిషన్ భగీరథ ద్వారా రోజు విడిచి రోజు మంచినీరు గ్రామాలకు అందించేవారని, అలాకాకుండా గత నాలుగు రోజులుగా గ్రామాలకు మంచినీరు సరఫరాలేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునిసిపల్ పరిధి గ్రామాలలో బావులు, బోర్లు లేక కేవలం మిషన్ భగీరథ పైపులైను ద్వారా అందించే నీటి నే తాగుతున్నారని అన్నారు. ఎప్పుడు మంచి నీళ్లు వస్తాయో కనీసం ప్రజలకు పక్క సమాచారం తెలపకుండా మొండి వైఖరి అవలంబిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ధ్వజమెత్తారు. ప్రజల దాహం తీర్చడానికి కనీసం సింగరేణి ట్యాంకుల ద్వారానైనా తక్షణ అవసరాల నిమిత్తం ప్రజలకు మంచినీరు అందించాల్సింది, అలాకాకుండా ఎవరో వస్తారు మిషనరీ రిపేరు చేస్తారు మీకు మంచినీళ్లు వస్తాయి అంటూ మాయమాటలు చెబుతూ మున్సిపల్ అధికారులు పబ్బం గడుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీరు కోసం మున్సిపల్ కార్యాలయం వెళితే ఏరోజుకారోజు వస్తాయి నీళ్లు, అంటున్నారు కానీ రావట్లేదని, ఫోన్ చేస్తే రిసీవ్ చేసుకోవట్లేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ కమీషనర్ ప్రజల దాహార్తిపై దృష్టి సారించి వెంటనే మోటర్ రిపేర్ లను రిపేరు చేయించి గ్రామాలకు మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే భవిష్య త్తులో మంచినీటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని, లేదంటే మునిసిపల్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఆధర్ల రాములు, ఏఐటీయూసీ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు,బోశెట్టి సంపత్ తదితరులు పాల్గొన్నారు.






# ఏ ఐ టి యు సి కౌన్సిల్ సభ్యులు గా కె సారయ్య, దేవరకొండ శంకర్ ఎన్నిక

**అక్షరకలం ఇల్లెందు ప్రతినిధి :-**





ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర నాలుగో మహసభలు కరీంనగర్ జిల్లా పద్మనాయక ఫంక్షన్ హాల్ లో 06-08 తేదిలలో జరిగిన ఈ మహసభలో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని, నూతన కౌన్సిల్ ను సభ్యులను మహసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహసభలకు ఇల్లందు నియోజకవర్గం నుండి రాష్ట్ర సమితి లో ప్రాతినిధ్యం దక్కడంతో నూతన రాష్ట్ర సమితి సభ్యులు గా నాలుగో సారి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శిగా వున్న దేవరకొండ శంకర్ ను ముడోవ సారి రాష్ట్ర సమితి సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర సమితి లో ఇల్లందు ఏరియా ప్రాతినిధ్యం దక్కడం వలన కార్మిక వర్గ పోరాటాలను మరింత ముందుకు తీసుకపోవటానికి దొహదపడుతుందని ఈప్రాంత పోరాటాలకు పునాది అని వీరి ఎన్నిక పట్ల ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్,బ్రాంచ్ సహాయ కార్యదర్శులు కొంగర వేంకటేశ్వర్లు, గడదాసు నాగేశ్వరరావు, క్లర్క్స్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఎఐటియుసి డివిజన్ అధ్యక్షులు జంగంపల్లి మోజేస్,టిజెఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోత్ కృష్ణ,ఉప సర్పంచ్ షేక్ ఖాసీం,ఫిట్ కార్యదర్శులు దాట్లవ వేంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, వి జయరాజు, జక్కుల శ్రీనివాస్, నూనె శ్రీనివాస్,మాలోత్ హరిసింగ్, కలవల సిద్దార్థ్, లచ్చిరామ్, వీరన్న,విజయ్ శ్రీనివాస్, సంతొష్ కుమార్, ఇబ్రహీం, షేక్ వలి, బాషపాక రవి, బంటు యాదగిరి, ఆలేం రాఘవేంద్రరావు, ఆకుల చందర్ రావు, నిమ్మల రాము,కొటేశ్వర రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# బెల్ట్ షాపులు, మద్యం సిండికేట్ల ఆగడాలు అరికట్టాలి.

## తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనగాల చైతన్య హెచ్చరిక.

**అక్షర కలం / భద్రాచలం**



భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, బుర్గంపహాడ్ మండలాల్లో అక్రమ బెల్ట్ షాపులు, మద్యం సిండికేట్ల వ్యాపారం వల్ల సామాన్య ప్రజలు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నా రని,ముఖ్యంగాపాఠశాలలు,కళాశాలలు, దేవాలయాల సమీపంలో మద్యం లభ్యం కావడం వల్ల మహిళలు, యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనగాల చైతన్య ఆందోళన వ్యక్తం చేశారు. అనేక మంది బాధితులు, మహిళలు తమ దృష్టికి తెచ్చిన ఈ సమస్యపై స్పందించిన కనగాల చైతన్య, తెలంగాణ రక్షణ సేన బృందంతో కలిసి భద్రాచలం ఎక్సైజ్ సీఐ కృష్ణయ్యను నేరుగా కలిసి ఫిర్యాదు పత్రం అందజేశారు. ఏజెన్సీ పరిధిలోని ఈ మండలాల్లో అక్రమ బెల్ట్ షాపులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సిండికేట్ల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కనగాల చైతన్య మాట్లాడుతూ. పాఠశాలలు, దేవాలయాలు ఉన్న ప్రశాంత వాతావరణంలో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల మహిళల రక్షణకు ముప్పు వాటిల్లుతోందని, యువత బాట తప్పుతోందని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ మద్యం వ్యాపారాన్ని అరికట్టకపోతే, మహిళలతో కలిసి పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

# కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు

**అక్షర కలం/ మహబూబాబాద్ :**

కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను మంగళవారం సెప్టెంబర్ 9,న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం ఏడు గంటలకు కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా..... ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ డిఎస్పి గౌరవనీయులు యన్. తిరుపతి రావు హాజరై మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు జీవితమంతా తెలంగాణకే అంకితం చేసిన వ్యక్తి అని, కాళోజీ గారు నిజాం నిరంకుశ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని, వారి రచనలు ఎల్లప్పుడూ అన్యాయానికి, అసమానతలకు వ్యతిరేకంగా ఉండేవి అని వారు 69 ఉద్యమంలోనూ, 96 లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమంలో కూడా చెరుకుగా పాల్గొన్నారని అన్నారు. కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ గారు మాట్లాడుతూ కాళోజి గారి జయంతి సందర్భంగా వారిని మనము గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, మహనీయులను వారి జయంతి, వర్ధంతు ల సందర్భంగా వారు సమాజానికి వారు అందించినటువంటి విలువలను, ఆదర్శాలను, స్ఫూర్తిదాయక రచనలను గుర్తుచేసుకొని, వాటిని భావితరాలకు అందించవలసిన బాధ్యత వాకర్స్ అసోసియేషన్ సభ్యులుగా మనందరిపై ఉందని అన్నారు. అలాంటి వారిలో కాళోజీ ఒకరిని, వారి రచనల్లో ప్రముఖమైనది నా గొడవ పుస్తకమని, అందులో అన్యాయాన్ని ఎదిరించిన వాడే నా స్నేహితుడని కాళోజి అన్నారని గుర్తు చేశారు. విశిష్ట అతిథిగా ఖమ్మం ఎక్సైజ్ సిఐ చిరంజీవి గారు మాట్లాడుతూ....... కాళోజి వాకర్స్ అసోసియేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆరోగ్యపరమైన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఈ వాకర్స్ అసోసియేషన్ కు నా వంతు అందిస్తానని అన్నారు. ఇంకనూ ఈ సమావేశంలో వాకర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, జిలకర శ్రీహరి, నేతుల వెంకన్న,బి రాజు, జగదీష్, వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, మల్లారెడ్డి, వేముల రవీందర్, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, నరేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, తోలిం వెంకటేశ్వర్లు, కమలాకర్, రాజన్న, రాంబాబు, మేడ వెంకటేశ్వర్లు, పగడయ్య, నల్లు దేవేందర్ రెడ్డి, దామోదర్, మధుకర్, విద్యాసాగర్,మల్లయ్య, లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
శ్రీ జోగులాంబ అమ్మవారి
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# కాళోజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

ప్రజాకవి సేవలను స్మరించుకున్న జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్



మహబూబ్‌నగర్. సెప్టెంబర్ 9 అక్షర కలం :

తెలంగాణ ప్రజాకవి, సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు తన రచనలు, కవిత్వం ద్వారా ప్రజల సమస్యలను సమాజం ముందుకు తీసుకువచ్చిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, సామాజిక పరిస్థితులు, ప్రజల ఆకాంక్షలను తన సాహిత్యంలో ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారని తెలిపారు. అన్యాయం, అసమానతలు, సామాజిక రుగ్మతలను నిర్భయంగా ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కాళోజీ కీలక పాత్ర పోషించారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథం వంటి ఆయన ఆశయాలు నేటి తరానికి కూడా మార్గదర్శకమని అన్నారు. కాళోజీ ఆలోచనా విధానాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రజలకు చేరువగా ఉంటూ వారి సమస్యలను సానుభూతితో విని పరిష్కరించడం ద్వారా సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందన్నారు. కాళోజీ నారాయణరావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల పట్ల బాధ్యతాయుతంగా, మానవతా దృక్పథంతో విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఆర్ఐలు కృష్ణయ్య, అశోక్‌కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని కాళోజీ నారాయణరావుకు ఘన నివాళులర్పించారు.

# సల్కర్‌పేట్‌లో మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



గండీడ్, సెప్టెంబర్ 9: అక్షర కలం

మండల పరిధిలోని సల్కర్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అండర్--14, అండర్--17 బాలుర, బాలికల వాలీబాల్ పోటీలు బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుతున్నారు. పోటీల సందర్భంగా పాఠశాల మైదానం విద్యార్థుల కేరింతలు, క్రీడా స్ఫూర్తితో సందడిగా మారింది. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని నిర్వాహకులు సూచించారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. పాల్గొన్నవారు: మండల విద్యాధికారి రుద్రారం జనార్ధన్, స్థానిక సర్పంచ్ ఏ. హేమలత, సల్కర్‌పేట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వెన్నచేడ్ సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిబాబు, ఉపసర్పంచ్ నవీన్ కుమార్, గ్రామ పెద్దలు, మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, సల్కర్‌పేట్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నవార్వాల్‌లో ఘనంగా కాళోజీ జయంతి

గండీడ్, సెప్టెంబర్ 9. అక్షర కలం :

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవిత విశేషాలు, ప్రజా ఉద్యమాల్లో పోషించిన పాత్ర, సాహిత్య సేవలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.
కాళోజీ నారాయణరావు ప్రముఖ కవి, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, సామాజిక అన్యాయాలపై చిన్ననాటి నుంచే స్పందించిన ఆయన నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల బాధలు, ఆకాంక్షలను తన కవితలు, రచనల ద్వారా సమాజానికి తెలియజేశారని వివరించారు.
'నా గొడవ' వంటి రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన కాళోజీని ప్రజలు ప్రేమగా లి'ప్రజాకవి'లిగా పిలుచుకునేవారని ఉపాధ్యాయులు తెలిపారు. ఆయన సాహిత్య, సామాజిక సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1992లో పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించిందన్నారు. కాళోజీ జన్మదినమైన సెప్టెంబర్ 9ను తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి. మల్లేష్, కె. వెంకటయ్య, వసంత, ఆయా శిరీష తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల శివారు ప్రభుత్వ సేకరిత భూముల్లో ఇంటి స్థల పట్టా ధ్రువపత్రాల పరిశీలన

ఈ నెల 18లోగా అసలు పత్రాలు తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి

గద్వాల తహసీల్దార్ హరికృష్ణ

జోగుళాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గద్వాల మండలం,గద్వాల గ్రామ శివారు పరిధిలోని సర్వే నంబర్లు 968,969,979,980,983,984, 985లో ప్రభుత్వం సేకరించిన భూముల్లో 2013 సంవత్సరంలో ఇంటి స్థల పట్టా ధ్రువపత్రాలు పొందిన లబ్ధిదారులు తమ వద్ద ఉన్న అసలు పట్టా ధ్రువపత్రాలు, సంబంధిత ఇతర పత్రాలను ఈ నెల 18వ తేదీలోగా గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. సదరు భూముల్లో ప్రభుత్వం 350 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో, ఇంటి స్థల పట్టా ధ్రువపత్రాలకు సంబంధించి కొంతమంది లబ్ధిదారులు గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి రిట్ పిటిషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు లబ్ధిదారుల వద్ద ఉన్న పట్టా ధ్రువపత్రాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి, వాటి నిజానిజాలను నిర్ధారించి నివేదిక సమర్పించాల్సి ఉందన్నారు. ఈ రిట్ పిటిషన్లకు సంబంధించి మొత్తం 558 మంది దరఖాస్తుదారుల్లో 375 మంది ఇప్పటికే తమ ధ్రువీకరణ పత్రాలను కార్యాలయంలో సమర్పించారని, మిగిలిన 183 మంది దరఖాస్తుదారులు తమ వద్ద ఉన్న అసలు పట్టా ధ్రువపత్రాలతో పాటు సంబంధిత ఇతర డాక్యుమెంట్లు ఏవైనా ఉంటే 2026 సెప్టెంబర్ 18వ తేదీలోగా తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తహసీల్దార్ సూచించారు. నిర్దేశిత గడువులోగా పత్రాలు సమర్పించని పక్షంలో, కార్యాలయంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ గారికి నివేదిక సమర్పించనున్నట్లు తహసీల్దార్ హరికృష్ణ స్పష్టం చేశారు.

# కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకం

జోగుళాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



అన్యాయాన్ని ఎదిరించే ప్రతిధ్వనిగా, హక్కుల కోసం పోరాడిన ప్రజాకవిగా కాళోజీ నారాయణరావు జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాళోజీ తన రచనల ద్వారా ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తూ సామాజిక చైతన్యానికి కృషి చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక సమస్యలపై ప్రశ్నాస్త్రంగా నిలిచిన 'నా గొడవ' పుస్తకం ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపుతుందని అన్నారు. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో మంజుల, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టేడియంలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జోగుళాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలను కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం గద్వాలలోని ఇండోర్ మైదానంను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్టేడియం పరిసరాలను, బ్యాడ్మింటన్ కోర్టు, జిమ్, మార్షల్ ఆర్ట్స్, తదితర విభాగాలను పరిశీలించారు. స్టేడియం ప్రహరీ పై క్రీడలకు సంబంధించిన పెయింటింగ్స్ తో పాటు ప్రముఖ క్రీడాకారుల చిత్రాలు, వారి వివరాలను పొందుపరచాలన్నారు. బ్యాడ్మింటన్ కోర్టులో సింథటిక్ మ్యాట్, లైటింగ్, పనులను చేయించాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టేడియంలో ఫ్లడ్ లైట్స్ పనిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని, ఆయా పనులన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, స్టేడియం ఇన్చార్జి బషీర్, విజయ్ తదితరులున్నారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు నమోదు చేయాలి

తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

తుంగతుర్తి, సెప్టెంబర్ 9:( అక్షర కలం)



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో బుధవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ వెంకన్నకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. 2026 జూన్ 8న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయన చావును కోరుకుంటున్నానని, కేసీఆర్ చావాలని బహిరంగంగా ప్రకటన చేశారని ఆరోపించారు.ఒక మాజీ ముఖ్యమంత్రి, రాజకీయ పార్టీ అధినేతపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై వెంటనే కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో గోపగాని రమేష్, తడకమళ్ల మల్లికార్జున్, గోపగాని వెంకన్న, బొజ్జ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షలతో వివో బిల్డింగ్ నిర్మాణం...

- కొల్చారంలో ఘనంగా భూమి పూజ...

కొల్చారం, సెప్టెంబర్ 09(అక్షర కలం)



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న వివో బిల్డింగ్‌కు బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మారుతి, అంగన్వాడీ సీఏలు స్వరూప, సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి, కరోబార్ వడ్ల ప్రభాకర్, వార్డు సభ్యులు చింతల కృష్ణ, ప్రవీణ్, యాదగిరి, డాక్టర్ బాలరాజు చౌరి, సంతోష్, నర్సింహులు, లక్ష్మీనారాయణ, ఆశన్న గారి శ్రీశైలం, ఆంజనేయులు, దేవన్న గారి ప్రశాంత్, గడ్డం రాములు తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో వివో బిల్డింగ్ నిర్మాణం పూర్తయితే సంబంధిత సేవలకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని గ్రామస్థులు తెలిపారు.

# పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ధర్నాకు మాజీ ఎమ్మెల్యే మద్దతు

అక్షర కలం, అందోలు ప్రతినిధి:



జీఓ నెంబర్ 97 రద్దుకు మద్దతుగా అందోలు జోగిపేట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సంఘీబావం తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల వద్దకు ఆయన రావడంతో విద్యార్థులను కళాశాల లోపలే వుంచి బయటకు రాకుండా తాళాలు వేసారు. క్రాంతి కిరణ్ లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఆయన కళాశాల అవరణ బయట ఆయన వేంట ఉన్న వారితో కలిసి ధర్నాకు దిగారు. విద్యార్థులు సైతం లోపల నిరసన నినాదాలు చేయడం విశేషం. అవరణలో క్రాంతి నిరసన తెల్పడంతో ప్రిన్సిపల్, పోలీస్ అధికారులు అయనను ఒక్కరిని విద్యార్థులను కావడానికి అనుమతిచ్చారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందన్నారు. జి ఓ నెంబరు 97 తో పాలిటెక్నిక్ విద్య నిర్వీర్యం అవుతుందనే ఆందోళన విద్యార్థుల్లో ఉందని, పాలిటెక్నిక్ విద్యను ఇంజనీరింగ్ విద్యతోనే పాటు ఉంచాలని అన్నారు. జి ఓ నెంబరు 97 రద్దు అయ్యే వరకు పాలిటెక్నిక్ విద్యార్థులకు బీఆర్ఎస్ తరుపున తాము బాసటగా ఉంటామని, ఇప్పటికైన రేవంత్ సర్కారు స్పందించి వెంటనే 97 జీఓ రద్దు చేసి పాలిటెక్నిక్ విద్య యదావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి.జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు పి. నారాయణ ముదిరాజ్, అర్జునయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ డిబి. నాగభూషణం, డాకూర్ సర్పంచ్ వసంత్ రెడ్డి, కౌన్సిలర్ నాగరత్నం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, బిర్ల శంకర్, ఖాజా పాషా, కరుణాకర్, ఉలువల వెంకటేశం, రవీందర్ గౌడ్, పల్లె వెంకట రమణ, ఇమ్రాన్ ఖాన్, విజయ్ కుమార్, సాయి కుమార్, తాలుక లక్ష్మణ్, పవన్ ముదిరాజ్, నర్సింలు, ఉన్నారు.

# మాణిక్య ప్రభు మందిరంలో మాసశివరాత్రి వ్రతం

అక్షర కలం, అందోలు ప్రతినిధి:



అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలోని శ్రీ మాణిక్య ప్రభు మందిరంలో బుధవారం మాసశివరాత్రి వ్రతాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ వ్రత కార్యక్రమంలో 39 మంది భక్తులు భిల్వఅర్చనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పట్లోల్ల ప్రవీణ్, పులుగం క్రిష్ణ, పటాలె వేంకటేశం, గుర్రపు క్రిష్ణ పాల్గొనగా, స్థానిక ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గోలి పద్మ పూజలో పాల్గొనడమే కాకుండా నిర్వహణ సహకారాన్ని అందించారు.

## మోడల్ పాఠశాలలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

మందమర్రి, సెప్టెంబర్ 09 అక్షర కలం:

పట్టణంలోని పిఎంశ్రీ పిజి ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల అండ్ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని, తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కాళోజీ తెలంగాణ భాష, సంస్కృతి, సామాజిక చైతన్యం కోసం చేసిన కృషిని వివరించారు. ఆయన రచనలు ప్రజల జీవన విధానాన్ని, భావాలను ప్రతిబింబిస్తూ సమాజంలో చైతన్యం తీసుకువచ్చాయని తెలిపారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యత, తెలంగాణ యాస, సాహిత్యం, సంస్కృతిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కాళోజీ రచనలు, కవితలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దళితబంధు నిధులు వెనక్కి వెళ్లలేదు

## కౌశిక్ రెడ్డి దుష్ప్రచారాన్ని దళిత సమాజం గమనిస్తోంది: వొడితల ప్రణవ్

**హుజూరాబాద్,సెప్టెంబర్09(అక్షర కలం):**



దళితబంధు లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్న రూ.50 కోట్ల నిధులను ప్రభుత్వం వెనక్కి తీసుకుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లిన డబ్బుల్లో ఒక్క రూపాయి కూడా వెనక్కి వెళ్లలేదని ఆయన స్పష్టం చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. దళితబంధు నిధులు వెనక్కి తీసుకున్నట్లు కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను నిరూపించాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని నిరూపించలేకపోతే రాజీనామా చేసి, దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం దళితులను ఉపయోగించుకోవడం తప్ప, వారి సంక్షేమం గురించి కౌశిక్ రెడ్డి నిజంగా ఆలోచించలేదని ప్రణవ్ ఆరోపించారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో దళితబంధు నిధులను ఎందుకు పూర్తిస్థాయిలో విడుదల చేయలేదని ప్రశ్నించారు. మొదటి నుంచీ బీఆర్ఎస్, కౌశిక్ రెడ్డి దళిత సమాజానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దళితబంధు నిధులను విడుదల చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, అర్హులైన లబ్ధిదారులకు త్వరలో నిధులు విడుదల చేస్తామని ప్రణవ్ తెలిపారు. అబద్ధపు ప్రచారాలతో దళితులను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే డ్రైవరు ల ప్రధాన లక్ష్యం : జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల, సెప్టెంబర్ 09 (అక్షర కలం)**






ప్రతి ఒక్క డ్రైవర్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవర్చుకోవాలన అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలిని ఆర్టీసీ డ్రైవర్లు ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణపై జగిత్యాల ఆర్టీసీ డిపోలో బుధవారం నిర్వహించిన ఆర్టీసీ డ్రైవర్ల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని, వారి సురక్షిత ప్రయాణం డ్రైవర్ల బాధ్యతపై ఆధారపడి ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని అన్నారు. ప్రతి డ్రైవర్ రహదారి భద్రతను తన వ్యక్తిగత బాధ్యతగా భావించి విధులు నిర్వహించాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ప్రమాదకరంగా ఓవర్‌టేకింగ్ చేయడం వంటి వాటికి డ్రైవర్లు దూరంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులను సమయానికి గమ్యస్థానాలకు చేర్చాలనే ఉద్దేశంతో వేగంగా వాహనం నడపడం కంటే, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మలుపులు, కూడళ్లు, వంతెనలు, రద్దీ ప్రాంతాలు, పాఠశాలలు, మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని, వారి సురక్షిత ప్రయాణం డ్రైవర్ల బాధ్యతపై ఆధారపడి ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని అన్నారు. ప్రతి డ్రైవర్ రహదారి భద్రతను తన వ్యక్తిగత బాధ్యతగా భావించి విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకపోవడం ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాల్సిన నియమమని స్పష్టం చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణకు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌కు ఆదర్శంగా నిలవాలని అన్నారు. డ్రైవర్ తీసుకునే ప్రతి నిర్ణయం ప్రయాణికుల జీవితాలపై ప్రభావం చూపుతుందని, అందువల్ల తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగ నిర్వహణలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలకు తావులేకుండా, సురక్షితంగా విధులు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచిన ముగ్గురు ఉత్తమ ఆర్టిసి డ్రైవర్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, శాలువాలతోవారిని సన్మానించి అభినందించారు.ఇతర డ్రైవర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రమాదరహిత డ్రైవింగ్‌కు కట్టుబడి విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, డీటీఓ మహమ్మద్ సందాని,ఆర్టీసీ ఆర్.ఎం రాజు, డిప్యూటీ ఆర్.ఎం భూపతి రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, డిపో మేనేజర్లు రమేష్, మనోహర్, హరి, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## బీసీల రాజ్యాధికారం కోసమే మల్లన్న పాదయాత్ర

**.....టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న**

**రాయికల్ సెప్టెంబర్ 9(అక్షర కలం):**



బీసీలకు రాజకీయంగా రాజ్యాధికారం సాధించడమే తీన్మార్ మల్లన్న చేపట్టనున్న పాదయాత్ర ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న అన్నారు. రాయికల్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీన్మార్ మల్లన్నపై అనేక కుట్రలు చేసిందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మల్లన్న శాసన మండలిలో అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సరైన రీతిలో స్పందించలేదని విమర్శించారు.ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, బీసీలు మరియు బహుజనులకు రాజకీయ రాజ్యాధికారం సాధించే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 17వ తేదీ నుంచి తీన్మార్ మల్లన్న పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అగ్రవర్ణ పార్టీలను నమ్మి బీసీలు ఇప్పటివరకు మోసపోయారని ఆరోపించిన ఆయన, బీసీలు, బహుజనులు ఐక్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో సభ్యత్వం తీసుకుని రాజ్యాధికార సాధన కోసం ఒకే తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.బహుజన రాజ్యాధికారం కోసం జరుగుతున్న తీన్మార్ మల్లన్న పాదయాత్రను ప్రజలందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అరె శేఖర్ దశరథం పాల్గొన్నారు.

## తెలంగాణకు కావాల్సింది డ్రామాల పాలన కాదు ప్రజాపాలన కావాలి .. జనసేన పార్టీ నిరసన దీక్ష

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 09:**





ఈ రోజు జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జి శంకర్ గౌడ్ ఆదేశాలు మేరకు జనసేన రాష్ట్ర నాయకులు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి పవన్ ఆధ్వర్యంలో సిద్దిపేట లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం పూల మాల వేసి నివాళులు అర్పించి నిరసన దీక్ష చేయడం జరిగినది.ఈ సందర్బంగా దాసరి పవన్ మాట్లాడుతూ నిన్న జనసేన రాష్ట్ర నాయకులను అసెంబ్లీ ముందు శాంతి యుత నిరసన కార్యక్రమం చేసేందుకు వెళ్ళితే పోలీస్ లు అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం అని అన్నారు. చర్చించడానికి రాష్ట్రశీ లో యూరియా కొరత. పీజు బకాయిలు. 22 ఏ జాబితా. ఉద్యోగుల సమస్యలు ఉండగా అధికార దాహం కోసం బి ఆర్ స్ అధికారం పోతే మళ్ళీ రాదనే ఆలోచనతో ఈ పార్టీ లు మనగధ కోసం సమస్యలను పక్కదారి పట్టేంచే విధంగా చీకటి ఒప్పందం చేసుకొని మదమేక్కి ఈ పార్టీ లు తన్నుకుంటూ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ అసెంబ్లీ సాక్షి గా వీళ్ళు వ్యవహరిస్తున్నారు అని అన్నారు. రానున్న రోజులలో స్థానిక ఎన్నికలలో మీ అవినీతి చరిత్ర ను ప్రజలలోకి తీసుకెళ్ళి మిమ్మల్ని ఒడగొట్టి ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చేరిస్తా వున్నాము. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని అసెంబ్లీ లో రైతుల. విద్యార్థుల. నిరుపేద భూముల గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.లేని యెడల మీ ఇళ్ల ముట్టడి కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జంగం సుధాకర్, గొడుగు శివ,బొరుక విజయ్,పీరాల పర్శరాములు,బండిపల్లి కృష్ణ, రమేష్ గౌడ్,మల్లేశం,గణేష్ రఘు,సురేష్,శివ,హైమద్, సాయి,అజయ్,హరిప్రసాద్, బాబు,మానశీకాల శ్రీకాంత్,సురేందర్,గజ్వెల్, దుబ్బాక నాయకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను కూడా అటకెక్కించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాజనర్సు

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 09:**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు సోమిరెడ్డి,కనకయ్య, జువన్న కనకరాజు, సాయిప్రేమ్ లతో కలసి మీడియా తో మాట్లాడారు. అసెంబ్లీలో 6 గ్యారంటీలపై అడిగినందుకు తమ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం పిరికిపంద చర్య అన్నారు. అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఉద్రిక్తతలో ఆవేశంలో అన్న మాటలను పట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి రాద్ధాంతం చేస్తున్నారని,ఇలాంటి దిక్కుమాలిన రాజకీయాలను తామెప్పుడూ చూడలేదని మండిపడ్డారు. కెసిఆర్ ఫామ్ హౌస్ పై దండయాత్ర అని ఒకరు, కెసిఆర్ చావు కోరుకుంటున్నామని మరొకరు ఇష్టారీతిగా వాగుతుంటే రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యేలను శాసనసభకు రాకుండా అడ్డుకోవడం, సస్పెండ్ చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని గొంతునొక్కడమే అని అభివర్ణించారు. కెసిఆర్ దళితులకు ఏం చేశారనేది ప్రజలందరికీ తెలుసునని 1995లోనే దళిత చైతన్య జ్యోతి పథకాన్ని అమలుపరచిన ఘనత కేసిఆర్ కు ఉందని గుర్తు చేశారు. ఆయన ఆలోచనలతో పుట్టిందే దళిత బంధు పథకం అని ప్రతి నియోజకవర్గానికి 100 యూనిట్ల చొప్పున దళిత బంధు అమలుపరచింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేసి దళితులందరికీ ఇంటింటికి 12 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కులాల కుమ్ములాటాలు పెట్టి రేవంత్ తనపబ్బంగడుపుతున్నాడన్నారు. కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ లను తిట్టడం తప్ప ప్రజలకు రేవంత్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు.6 గ్యారంటీలపై ప్రశ్నించినందుకు సస్పెండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల సస్పెన్షన్ఎత్తివేసి ప్రజాస్వామ్యబద్ధంగా శాసనసభనడిపించాలన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని,వచ్చే ప్రభుత్వం కచ్చితంగా తమదేనని ధీమా వ్యక్తం చేశారు. 22ఏ పై ప్రజలంతా ప్రశ్నిస్తే అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పిన రేవంత్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి చర్చలు ఎవరితో జరుపుతాడని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ తన తీరు మార్చుకొని ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన కొనసాగించాలని లేనిపక్షంలో .. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు మేర సత్తయ్య, మోహిజ్,తిరుపతి,నవీన్, పరుశరాములు ప్రశాంత్ పలువురు పాల్గొన్నారు.






## ఘనంగా మండల స్థాయి క్రీడలు ప్రారంభం



**వీణవంక, సెప్టెంబర్ 9 (అక్షర కలం ):**

వీణవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఎస్. శోభారాణి, వీణవంక సర్పంచ్ దాసారపు సరోజన హాజరై క్రీడలను ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మండల విద్యాధికారి శోభారాణి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం పెరుగుతాయి. ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలి అని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పి ఈటి లు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లిలో ఊరంతా వనభోజనాలు



**వీణవంక, సెప్టెంబర్ 9 ( అక్షర కలం ):**

వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం గ్రామస్థులందరూ కలిసి వనభోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ కలకొండ సరోజన మాట్లాడుతూ, ప్రకృతి ఒడిలో గ్రామస్థులంతా ఒకటై వనభోజనాలు చేసుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఊరిలో పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఈ సందర్భంగా దేవుడిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగిస్తున్న మహిళా కౌన్సిలర్ల భర్తలు.

జగిత్యాల, సెప్టెంబర్ 09 (అక్షర కలం) జగిత్యాల పట్టణంలోని అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో మహిళా కౌన్సిలర్ల భర్తలు అనవసర జోక్యం చేసుకుంటూ తమ విధులకు ఆటంకం కలిగిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పట్టణంలోని పలువురు అంగన్వాడి టీచర్లు బుధవారం జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో మహిళా కౌన్సిలర్ల భర్తలు అంగన్వాడి కేంద్రాలకు తరచుగా వస్తూ తమపై పెత్తనం చెలాయించడమే కాకుండా లబ్ధిదారుల ముందు తమను దుర్భాషలాడుతూ అవమానాలకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోషకాహార పంపిణీ సమయంలో తాము కౌన్సిలర్లకు సమాచారం ఇస్తున్నామని అయితే మహిళా కౌన్సిలర్లను కాదని వారి భర్తలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి తమను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తోపాటు గత మూడు నెలలుగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు సర్ కార్యక్రమంలో పాల్గొంటున్నామని, అయితే కొంతమంది కౌన్సిలర్లు, మహిళ కౌన్సిలర్ల భర్తలు ఓటర్ల జాబితాలో తాము చెప్పినట్లు మార్పులు చేర్పులు చేయాలని ఒత్తిడి తీసుకు వస్తున్నారని, మాట వినని బి ఎల్ ఓ ల (అంగన్వాడి టీచర్ల)పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ మాట్లాడుతూ మహిళా కౌన్సిలర్ల భర్తలు అంగన్వాడి కేంద్రాల నిర్వాహన విషయంలో జోక్యం చేసుకోవడం సరికాదని ఏవైనా లోపాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి అంగన్వాడీ టీచర్ల విధులకుఆటంకాలు కలిగిస్తే సహించేది లేదని, ఈ విషయం మున్సిపల్ చైర్మన్, కమిషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలి

**ఇల్లందకుంట,సెప్టెంబర్09 ( అక్షర కలం ):**

ఇల్లందకుంట మండలం రాచపల్లి ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, షూస్‌ను హెచ్ఎం పల్లె రాములు, సర్పంచ్ భూస అశోక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందుతోందన్నారు. తల్లిదండ్రులు డబ్బులు వృథా చేయకుండా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. పాఠశాలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెరుమాండ్ల మొండయ్య, వార్డు సభ్యులు నగేష్ గుప్త, రాజకుమార్, శ్రీనివాస్, యమున - కుమార్, ఉపాధ్యాయులు రమాదేవి, కోమల, లావణ్య, విద్యార్థులు, పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# ప్రజాకవి కాళోజీకి ఘన నివాళులు



**మందమర్రి, సెప్టెంబర్ 09 అక్షర కలం:**

పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ, తెలంగాణ భాష, యాసలోని పదును, ప్రత్యేకతను తన రచనలతో చాటిచెప్పిన కాళోజీ ప్రజల భాషలోనే ప్రజల సమస్యలు, ఆకాంక్షలను ప్రతిబింబించారని కొనియాడారు. తన కలాన్ని సామాజిక చైతన్యానికి సాధనంగా మలచి, అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మానవ హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. తెలంగాణ భాష కేవలం మన మాట తీరు మాత్రమే కాదని, అది మన సంస్కృతి, జీవన విధానం, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ భాషకు సాహిత్య గౌరవాన్ని తీసుకురావడంలో కాళోజీ పాత్ర విశిష్టమైనదని తెలిపారు. కాళోజీ స్ఫూర్తిని నేటి తరానికి అందించాలని, భాషా వైభవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సాయికిరణ్, రెవెన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్లు ఏ రాణి, ఈ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు ఈ వసంత్, బి ప్రదీప్, పున్నం చందర్, మెప్మా ఇన్‌చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, సిస్టమ్ మేనేజర్ ఏ శిరీష్, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి శ్యాంబాబు, ఎంఐఎస్ ఆపరేటర్ ఈ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

--పోలీసులకు సహకరించాలి.. డీజేలకు అనుమతి లేదు

--చందూర్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం



**అక్షరకలం, చందూరు**

ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని చందూర్ పోలీసులు సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. బుధవారం చందూర్ పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, ఊరేగింపులు, నిమజ్జనం తదితర అంశాలపై చర్చించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. గణేష్ ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా వివాదాలకు, అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. ఈ సమావేశంలో చందూర్ సీఐ టీ. రాము, ఎస్ఐ శివకుమార్, ఏఎస్సై వెంకటేశ్వర్లు, హెచ్‌సీ శంకరయ్య, పోలీస్ సిబ్బంది కృష్ణ కౌశిక్, రాజు, అనిల్, కిరణ్ కుమార్, సైదులు, చందూర్ మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, పాలకవర్గ సభ్యులు, చందూర్ మండలంలోని గ్రామ సర్పంచ్‌లు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హైవే హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ పంజా

--55 కిలోల నాణ్యత లేని ఆహారం ధ్వంసం



**అక్షరకలం నల్లగొండ**

జాతీయ రహదారి --65 వెంబడి ఉన్న హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో బుధవారం ఆహార భద్రతా అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. కమిషనర్, టీజీ సేఫ్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి పర్యవేక్షణలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్. శివ శంకర్ రెడ్డి ఈ దాడులు చేపట్టారు. ?చిట్యాలలోని 'బ్లూ ఫాక్స్ మినర్వా కేఫ్'లో తనిఖీలు చేపట్టిన అధికారులు, అక్కడ తీవ్ర అపరిశుభ్రత, తీవ్ర లోపాలను గుర్తించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, సక్రమంగా నిల్వ చేయని గ్రేవీలు, మాంసం, మంచూరియాతో సహా దాదాపు 55 కిలోల నాణ్యత లేని ఆహారాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఆ కేఫ్‌కు మెరుగుదల నోటీసు జారీ చేయడంతో పాటు, 6 రకాల ఆహార నమూనాలను ల్యాబ్ విశ్లేషణ కోసం సేకరించారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని, ఆహార పరిరక్షణ ప్రమాణాలు పాటించని వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి హెచ్చరించారు. హైవే వెంబడి ఉన్న అన్ని హోటళ్లలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## వెంకటాపూర్ లో ఎస్ఐఆర్ ప్రత్యేక గ్రామసభ

**మందమర్రి, సెప్టెంబర్ 09 అక్షర కలం:**

మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేష్ అధ్యక్షతన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)- 2026పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై వివరించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ క్రమంలో మార్కింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ --2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా



నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, బిఎల్ఓ లు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## నేటి జనసేన పార్టీ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

జనసేన చలో మంచిర్యాల పోస్టర్ ఆవిష్కరణ

**మందమర్రి, సెప్టెంబర్ 09 అక్షర కలం:**



జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఆత్మీయ సమావేశం గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి జనసేన పార్టీ సభ్యులు, పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై, సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మంతెన సంపత్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ నాయకులు జీవన్ వడ్లకొండ, రాష్ట్ర అధికార ప్రతినిధి మూలా హరీష్ గౌడ్, సీనియర్ నాయకుడు ఆవుల సాగర్ లు కోరారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల సాగర్ ఆధ్వర్యంలో జనసేన చలో మంచిర్యాల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఈ ఆత్మీయ సమావేశానికి పార్టీ రాష్ట్ర నాయకులు హాజరై, జన సైనికులకు దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. పార్టీ శ్రేణులు, పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు పార్టీలో చేరాలని అనుకునేవారు సైతం కార్యక్రమానికి హాజరై, పార్టీలో చేరాలని కోరారు. ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పట్టణ మున్సిపాలిటీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ చెన్నూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు పిట్టలా సుధాకర్, రాసమల్ల రాజేష్, వాసాల అజయ్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ కన్నుమూత.. పట్టణంలో తీవ్ర విషాదం

**మందమర్రి, సెప్టెంబర్ 09 అక్షర కలం:**

బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు జే రవీందర్ (జేఆర్) అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని రెనో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఆయన తుదిశ్వాస విడిచారు. జే రవీందర్ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తూ, టి(బి)ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పార్టీ కార్యక్రమాల్లో, పార్టీ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకుడిగా పార్టీని, యూనియన్ ను ముందుండి నడిపించారు. ఈ ప్రాంతంలో గతంలో జరిగిన సాధారణ ఎన్నికలు, సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల్లో పార్టీ, యూనియన్ గెలుపుకు ఆయన ఎంతగానో కృషి చేశారు. పార్టీలకు అతీతంగా అందరితో సత్సంబంధాలు



కొనసాగిస్తూ, ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆత్మీయత, మంచితనం, సేవా భావం పార్టీ శ్రేణులతో పాటు పట్టణ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. ఆయన మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, పట్టణ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన అంత్యక్రియలు గురువారం పట్టణంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 27వ తేదీన జిల్లాలలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి వాణి ప్రసాద్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలలో పర్యాటక రంగ అభివృద్ధికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, వివిధ శాఖల సమన్వయంతో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించి, జిల్లాలలో పర్యాటక ప్రదేశాల ప్రచారం, అభివృద్ధి కోసం ఆసక్తి కలిగిన యువతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. యువ టూరిజం క్లబ్‌ల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమాలను ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలలో నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 142 పర్యాటక ప్రాంతాలను గుర్తించిన నేపథ్యంలో, ఆయా ప్రాంతాలలో సందర్శకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు వినూత్న ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఫిల్మ్ టూరిజం ద్వారా పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించాలని తెలిపారు. జ్ఞాన భారత్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉన్న పురాతన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని, ఇందు కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, జిల్లాలోని వివిధ ప్రాంతాలు, దేవాలయాలు, మఠాలు, గ్రంథాలయాలు, విద్యాసంస్థలు, ఇతర సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి సమగ్ర జాబితా రూపొందించాలని తెలిపారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లను డిజిటలైజ్ చేసి, కేంద్రీకృత సేకరణ లోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రదేశాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, వాటికి విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, పర్యాటక ప్రాంతాలను ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - 2026లో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం నర్వ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలను వేగవంతం చేసి నిర్ణీత గడువుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియ నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ఓటర్లకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని టేకుమట్ల గ్రామంలో తహశీల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాబు లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కుందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహశీల్దార్ తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. అనంతరం వేలాల గ్రామంలో ఇసుక రీచ్ నుండి ఎస్ఎస్ఎంఎంఎస్ వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఇసుకను పారదర్శకంగా, అధికారికంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు బుకింగ్ ప్రకారం నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955